# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ ఆదివారం, 16 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 195 పేజీలు 08 వెల : 6/-


## పైసలు కొట్టు.. అనుమతులు పొందు..!



8లో..

భువనగిరి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల మాయాజాలం!

## కులగణన సర్వేకు చట్టబద్ధత కల్పిస్తాం



రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

కులగణన సర్వేకు చట్టబద్ధత కల్పిస్తామని, కేబినెట్ తీర్మానంతోపాటు శాసనసభలో చట్టం తీసుకొస్తామని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను బిజెపి నాయకులు వక్రీకరించడం తగదని అన్నారు. ప్రధానమంత్రి మోడీ కులానికి సంబంధించిన ప్రస్తావన తెచ్చి తెలంగాణ బలహీన వర్గాలకు అన్యాయం చేసే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు. గత ఎన్నికల నేపథ్యంలో రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్రలో భాగంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా

మిగతా 7లో..

## కోడ్ లేని జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్లు

- ప్రభుత్వ భూముల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టండి
- ఇండ్ల నిర్మాణంతో మధ్యతరగతి ప్రజల సొంతింటి కల సాకారం
- డిజిటల్ భూ సర్వేకు అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి
- సమావేశంలో డిప్యూటి సీఎం భట్టి పాల్గొన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వ ర్తించని ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి రంగారెడ్డి జి ల్లా ల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని డి ప్యూ టీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. సచివాలయంలో శనివారం రెవిన్యూ, హౌసింగ్, సమాచారశా ఖ ఉన్నత అధికారులతో 2025-26 బడ్జెట్ ప్రతిపాదనల పై మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి సమీక్షించారు. రాష్ట్రంలో ఇండ్లు లేని పే దలకు ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వాడానికి ఈ ఏడాది ప్ర తి నియోజక వర్గానికి 3500 ఇండ్ల చొప్పున బడ్జెట్‌లో ని ధులు కేటాయించిందని అన్నారు. ముఖ్యమంత్రి సొంత జి ల్లా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రారంభించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఆరు గ్యారంటీల అమలులో భాగమే ఇందిరమ్మ ఇండ్ల

మిగతా 8లో..

## మహా కుంభమేళా గడువు పొడిగించండి

సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేష్ యాదవ్



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగున్న మహా కుంభమేళాకు కోట్లాది భక్తులు పోటెత్తుతున్నారు. అక్కడికి వెళ్లే రైళ్లతోపాటు రహదారులు కిక్కిరిసిపోయాయి. దీంతో కొందరు భక్తులు కుంభమేళాకు వెళ్లలేకపోవడంపై సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేష్ యాదవ్ స్పందించారు. ఈ నేపథ్యంలో మహా కుంభమేళా గడువును పొడిగించాలని యూపీ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. 'ఇప్పుడు చాలా మంది మహా కుంభ్‌కు వెళ్లాలని కోరుకుంటున్నారు. కానీ వెళ్లలేకపోతున్నారు. ఇలాంటి పరిస్థితిలో మహా కుంభ్ సమయ పరిమితిని ప్రభుత్వం పొడిగించాలి' అని అన్నారు.

# ఎవరేమనుకున్నా డోంట్ కేర్..

- వచ్చే బడ్జెట్ సెషన్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు
- బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్లపై ప్రత్యేక పార్లమెంట్ సెషన్ పెట్టాలి
- మోడీ లీగల్లీ కన్వెర్టెడ్ బీసీ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డే ఒప్పుకున్నారు
- ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ :** తన గురించి ఎవరు ఏమనుకున్నా, ఎలాంటి విమర్శలు చేసినా తాను పట్టించుకోనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మార్గదర్శకత్వం మేరకే కులగణన సహా అన్నీ చేస్తున్నామన్నారు. రాహుల్ గాంధీతో గ్యాప్ అంతా ఊహాగానాలే అని కొట్టిపారేశారు. పార్టీ అగ్రనేతగా ఆయన ఎజెండాను సీఎంగా నెరవేర్చడమే తన పని అని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో తన పనిని తాను చేసుకుంటున్నట్టు తెలిపారు. నేను కొందరికి నచ్చక పోవచ్చు. నన్ను కొందరు అంగీకరించకపోవచ్చు. కానీ నా పని నేను చేస్తున్నాను. నన్ను ప్రశ్నించే పరిస్థితి తెచ్చుకోను. కాంగ్రెస్ తరఫున ప్రజలకు హామీ ఇచ్చింది నేను, అమలు చేయకపోతే అడిగేది నన్నే. కొంతమంది నాపై అబద్ధపు ప్రచారాలు చేసి, పైశాచిక ఆనందం పొందుతున్నారు" అని విమర్శించారు. మంత్రివర్గ విస్తరణ తన ఒక్కడి నిర్ణయం కాదన్నారు. పీసీసీ కార్యవర్గం, మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై కొందరు పైశాచిక ఆనందం కోసం ఊహాగానాలు వ్యాప్తి చేస్తున్నారని విమర్శించారు. వచ్చే బడ్జెట్ సెషన్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెడతామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేసిన కులగణన యావత్ దేశానికే రోడ్ మ్యాప్ అని చెప్పారు. ఎంతో శాస్త్రీయంగా చేపట్టిన ఈ కులగణనతో రాష్ట్ర ప్రజల సంక్షేమానికి బాటలు వేయ బోతున్నామన్నారు. ఎస్సీ కులాల నుంచి వచ్చిన కొన్ని అభ్యంతరాలపై అధ్యయనానికి గడువు పెంచినట్టు తెలిపారు. ఎస్సీ ఉప కులాలకు సంబంధించిన అభ్యంతరాలపై కమిషన్ అధ్యయనం చేస్తోందన్నారు. కులగణనపై ఎలాంటి రాజకీయ జోక్యమూ ఉండదనీ, ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదికను యథాతథంగా అమలు చేస్తామని చెప్పారు. శనివారం నాడిక్కడ తుగ్లక్ రోడ్‌లోని అధికారిక నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. 1931 తర్వాత ఇప్పటి వరకూ కులగణన జరగలేదన్నారు. మొదటి దశలో మిస్ అయిన వారి కోసం ఈనెల 16 నుంచి 28 వరకు మరోసారి కులగణన చేపడుతు న్నట్టు వెల్లడించారు. ఇకపై కేంద్రంలోని బీజేపీ సర్కారు, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో తెలంగాణ విధానాన్ని అనుసరించక తప్పదన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ, కుల గణనలో తెలంగాణ ఒక రోల్ మోడల్‌గా నిలిచిందని చెప్పారు. వర్గాలవారీగా లెక్కలు తేల్చటంలో కులగణన మొదటి దశ పూర్తయిందని వివరించారు. ఇకపై ఈ వెల్లడైన వివరాల ఆధారంగా భవిష్యత్తులో కమిషన్ లేదా కమిటీ వేసి ప్రజలకు ఏ విధంగా సంక్షేమ ఫలాలు చేరువ చేయాలో కసరత్తు చేస్తామన్నారు.

మిగతా 8లో..

## జనాభా ప్రకారమే బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

- విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లకు మూడు వేర్వేరు బిల్లులను పెట్టాలి
- కుల సర్వే పూర్తి స్థాయి నివేదికను అసెంబ్లీలో పెట్టాలి
- డెడికేటెట్ కమిషన్ నివేదికను బహిర్గతం చేయాలి
- ఖమ్మంలో బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత
- అక్రమ కేసులకు తలొగ్గేదే లేదు.. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటాం
- బీఆర్ఎస్ నాయకులు లక్కినేని సురేందర్ ను ఖమ్మం జైలులో పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామనడం దారుణమని, జనాభా



దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు లెక్కల ప్రకారం చూసినా రాష్ట్రంలో బీసీలు 46 శాతం ఉన్నారని, రీ సర్వే చేయడంతో మరో 1.5 లేదా 2 శాతం బీసీల జనాభా పెరుగుతుందని తెలిపారు.

మిగతా 8లో..

## రాష్ట్రంలో నీటి సంక్షోభం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

రాష్ట్రంలో భూగర్భజలాల గణనీయంగా తగ్గుతున్నాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు గ్రామాల్లో బిందెలు పట్టుకుని తిరుగుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రాన్ని భూగర్భజలాల సంరక్షణలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిపిందని, ప్రస్తుత ఏడాది కాంగ్రెస్ పాలనలో నీటి ప్రణాళికల నిర్వహణలో పూర్తిగా వైఫల్యానికి గురవుతున్నాయి ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పాలన తెలంగాణను నీటి సంక్షోభం వైపు నెట్టింది, బలమైన నీటిపారుదల వ్యవస్థను ప్రభుత్వ నిర్లక్ష్యంతో పతనం అవుతోంది, రిజర్వాయర్లలో నీటి నిల్వలు గణనీయంగా తగ్గిపోతున్నాయి.

## 17 నుంచి ఫాస్ట్ ట్యాగ్ కొత్త రూల్స్..

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**




దేశంలోని వాహన వినియోగదారులకు కొత్త ఫాస్ట్ ట్యాగ్ నియమ నిబంధనలు అమల్లోకి రాబోతున్నాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 2025 జనవరి 28న కొత్త నియమాలను జారీ చేసింది. ఈ నిబంధనల ప్రకారం ఫిబ్రవరి 17, 2025 నుంచి మీరు టోల్ ప్లాజాకు చేరుకున్న తర్వాత 60 నిమిషాల కంటే ఎక్కువ సమయం తీసుకుంటే, ఫాస్ట్ ట్యాగ్ బ్లాక్ అవుతుంది. ఆ సమయంలో చెల్లింపులు జరగవు. అదేవిధంగా ట్యాగ్‌ను టోల్ ప్లాజా వద్ద చూపించిన తర్వాత కనీసం 10 నిమిషాలకు బ్లాక్‌లిస్ట్ చేయబడితే కూడా చెల్లింపులు జరగవు. ఈ కొత్త నియమాల ప్రకారం వినియోగదారులకు 70 నిమిషాల సమయం లభిస్తుంది. దీని ద్వారా వారు తమ ఫాస్ట్ ట్యాగ్ స్థితిని అప్‌డేట్ చేసుకోవచ్చు. టోల్ ప్లాజాకు చేరుకుని, చివరి క్షణంలో ఫాస్ట్ ట్యాగ్ రీఛార్జ్ చేస్తే, అది మీకు ప్రయోజనం చేకూర్చదు. మీ ట్యాగ్ ముందే బ్లాక్‌లిస్ట్ చేయబడితే, టోల్ ప్లాజా వద్ద రీఛార్జ్ చేసినా, చెల్లింపులు జరగవు. దీని కారణంగా మీరు రెట్టింపు టోల్ ఛార్జీలు చెల్లించాల్సి వస్తుంది. ఇది వినియోగదారులకు అదనపు భారంగా పరిణమించనుంది. అలాగే ఫాస్ట్ ట్యాగ్ బ్లాక్ లిస్ట్‌లో ఉన్నప్పుడు మీరు టోల్ ప్లాజాను దాటితే రెట్టింపు ఛార్జీలు వసూలు చేస్తారు. ఈ సమయంలో మీరు 10 నిమిషాల ముందు ట్యాగ్ రీఛార్జ్ చేస్తే, మీరు పెనాల్టీ వాపసు పొందవచ్చు. దీనివల్ల మీరు అదనపు ఛార్జీలు చెల్లించకుండా ఉండవచ్చు.

TIMES OF VARTHA (16-02-2025)MADK_times of varha main (13-2).qxd 2/16/2025 6:13 AM Page 2



## బ్రిడ్జి వేసారు.. రోడ్డు మరిచారు..



పూర్తిగా గుంతలమయమైన రోడ్డు పట్టించుకోని అధికారులు..

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండల కేంద్రంలోనీ గాంధారి వయా నల్లమడుగు మీదుగా లింగంపేట్ వెళ్ళే దారి లో రామాలక్ష్మణపల్లి గ్రామ సమీపంలో BT రోడ్డు పై బ్రిడ్జి నిర్మించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలం చెందారు. దీనిపై గతంలో స్థానిక దినపత్రికలో కథనం ప్రచురించింది.. దానిపై స్పందించిన అధికారులు ఇప్పుడు బ్రిడ్జి మాత్రమే వేసి రోడ్డు మరిచారు. ఈ రోడ్డుపై పూర్తిగా గుంతలు కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోడ్డు పై నిత్యం గాంధారి నుండి లింగం పేట వరకు అధిక వాహనాలు నడుస్తుంటాయి ఇప్పటివరకు పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రోడ్డు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## మైత్రి సివిల్ కన్స్ట్రక్షన్ లిజనింగ్ వర్క్స్ ఆఫీసును ప్రారంభించిన పిఏసి చైర్మన్ గాంధీ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ లో దాసరి రాహుల్ ప్రదీప్, బుల్లెట్ రవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మైత్రి కన్స్ట్రక్షన్స్ లిజనింగ్ వర్క్స్ ఆఫీస్‌ను శనివారం స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. వారిరువురిని మైత్రి కన్స్ట్రక్షన్ యాజమాన్యం శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులుగా సమాజ శ్రేయస్సుకై పనిచేస్తూ మరొక అడుగు ముందుకు వేస్తూ కన్స్ట్రక్షన్స్ లిజనింగ్ వర్క్స్ ఆఫీసును ప్రారంభించి, సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో కన్స్ట్రక్షన్స్ లోన్లు ఇప్పించి మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎల్లమ్మబండ ప్రాంతాన్ని ఎంచుకొని ఇలాంటి ఆఫీసు ఓపెన్ చేయడం సంతోషకరమని, ఆఫీస్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో శ్రేయోభిలాషి తెల్ల హరికృష్ణ ఆల్విన్ కాలనీ డివిజన్ కి సంబంధించిన వివిధ రాజకీయ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, బస్తీ వాసులు, మహిళా నాయకురాలు, మిత్రులు శ్రేయోభిలాషులు జర్నలిస్టు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతి అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు అవసరమైన లోడ్ స్పీకర్ సెట్ ను బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు వేల్పుల నర్సింలు పాఠశాలకు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిసా గణేష్, పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 18న మిర్చి రైతుల మహా ధర్నా

హైదరాబాద్: రాష్ట్రంలో మిర్చిబోర్డు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వ తేదీన ఖమ్మంలో మిర్చి రైతుల మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రైతు సంఘం నాయకుడు బొంతు రాంబాబు తెలిపారు. దేశంలో అత్యధికంగా ఖమ్మం పరిసర ప్రాంతాల్లో మిర్చి సాగు అవుతున్న నేపథ్యంలో ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా క్వింటాల్ మిర్చి ధరను రూ.25వేలుగా ప్రకటించాలని ఆయన కోరారు.



## వైభవోపేతంగా రాయిగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవిని సన్మానించిన ఆలయ నిర్వాహకులు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం రాయగిరి గ్రామ తూర్పు భాగం కొండలపైన స్వయంభువుగా వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి మాఘమాసం ఫిబ్రవరి నెలలో స్వామివారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. ఏ బ్రహ్మోత్సవాలలో రాష్ట్ర నలుమూలల నుండి వేలాది భక్తులు తరలివచ్చి నిర్వహించబడే బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లిస్తుంటారు. ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ ప్లానింగ్ బోర్డ్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, నిర్వాహకులు ఆయనను స్వాగతం పలికి స్వామివారి ఆశీర్వచనాలను అందజేశారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రవికుమార్ మాట్లాడుతూ ఆలయ నిర్వాహకులు బ్రహ్మోత్సవాలలో పాల్గొనే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం కీర్తనలు, బాలల కళాకారుల బృందాలచే నిర్వహించబడిన ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయన్నారు. బ్రహ్మోత్సవాలకు పాల్గొనే భక్తుల కోసం ఆలయ నిర్వాహకులు మౌలిక వసతులు కల్పించినందుకు వారిని ప్రత్యేకంగా అభినందించారు. చిన్నారుల బృందం, నాట్య కళాకారులను, బాలల నాట్య బృందాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు తంగళ్ళపల్లి రవికుమార్ ను శాలువాతో సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జయంతి ఉత్సవాలలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొన్నారు. వినాయకనగర్ లో గల



సేవాలాల్ మహరాజ్ విగ్రహానికి కలెక్టర్ స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల బాధ్యులు, జిల్లా అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భోగ్ బండార్ లో పాల్గొని నైవేద్యం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగురావు, వివిధ శాఖల అధికారులు, గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియూ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ జయంతి

### జెఎన్‌టియూ ప్రొటెక్షన్ ఫోర్స్, స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం

భోగ బందార్, అన్నదానం





టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జవాహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం జె ఎన్ ట్ యూ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో జెఎన్‌టియూ క్యాంటీన్ వద్ద శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా క్యాంటీన్ నుండి అన్ని డిపార్ట్మెంట్ల మీదుగా శోభా యాత్ర నిర్వహించుకోవడం జరిగింది తదనంతరం భోగ బందార్ కార్యక్రమం నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జెఎన్ టి యూ ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు రాహుల్ నాయక్ మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ కేవలం బంజారాలకే కాదు హిందూ ధర్మాన్ని ఆచరిస్తూ జీవిస్తున్న అందరికీ ఆదర్శప్రాయమని, బంజారాల ఆచార వ్యవహారాలను కాపాడుతూ సనాతన ధర్మాన్ని పరిరక్షించే బాధ్యతను నాడు సంత్ సేవాలాల్ తీసుకున్న కారణంగానే నేటి వరకు బంజారా జాతి లోపల ఎటువంటి కన్వర్షన్స్ మత మార్పిడులు జరగకుండా ఉన్నాయనిన్నారు. నేటి బంజారా విద్యార్థులు అందరూ కూడా, బంజారా సమాజం అంతా కూడా సంత్ సేవాలాల్ సాధనకై కృషి చేసి, బంజారాల సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాలనీ, కృషి చేయాలని తెలిపారు. తదనంతరం జేఎన్టీయూ టీచర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సైదా నాయక్ మాట్లాడుతూ జెఎన్ టి యూ లో సంత్ సేవాలాల్ జయంతిని ఇంత ఘనంగా నిర్వహించిన జెఎన్ టీ యూ ప్రొటెక్షన్ ఫోర్స్ టీమ్ ని అభినందించారు మొదటిసారిగా జెఎన్‌టీయు చరిత్రలో సేవాలాల్ జయంతినీ జయంతి రోజున ఇంత ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించి, మమ్మల్ని భాగస్వామ్యం చేసినందుకు అభినందనలు తెలిపారు. బంజారా విద్యార్థులు అంతా బంజారా సమాజం అంతా, సంత్ సేవాలాల్ కలలుగన్న సమ సమాజం కొరకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆంజనేయ ప్రసాద్ మెకానికల్ విభాగాధిపతి రాంజీ, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స సమ్ములాల్, కాంట్రాక్ట్ అధ్యాపకులు సురేష్ నాయక్, బాలకృష్ణ, శివకుమార్, శివారెడ్డి విద్యార్థులు సాగర్ నాయక్, దుర్గాప్రసాద్, నితిన్, గగన్ కౌశిక్, తనూజ్, చందు, జైరాం, విశాల్, సుజయ్,సంగెం సిరి, ప్రసన్న, లయ, వర్ష తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ట్రైనీ ఐపీఎస్‌లు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శిక్షణలో భాగంగా 2024 బ్యాచ్ ట్రైనీ ఐపీఎస్ లు శనివారం బాలానగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ లో జరుగుతున్న పనులను, వివిధ కేసుల పనితీరును పరిశీలించారు. 2024 ట్రైనీ ఐపీఎస్ బ్యాచ్ కి చెందిన శశాంత్ ఎన్.ఎం (కర్ణాటక), అభిషేక్ షిర్రా (రాజస్థాన్), హస్సన్ రియాజ్ (మల్దీవ్స్) లు పోలీస్ స్టేషను సందర్శించిన వారిలో ఉన్నారు. వీరికి బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో స్వాగతం పలికి సహకరించారు. స్టేషన్ పరదిలో పలు అంశాలపై సీఐ నర్సింహా రాజును వారు అడిగి తెలుసుకున్నారు. కానిస్టేబుల్ నుంచి స్టేషన్ హౌజ్ ఆఫీసర్ వరకు నిర్వర్తించే విధులను ఆయన ట్రైనీ ఐపీఎస్‌లకు వివరించారు. అంతేకాక ఎఫ్ఐఆర్ నమోదు, నిందితుల రిమాండ్, చార్జిషీట్ దాఖలు, కేసుల దర్యాప్తుతోపాటు విధుల్లో పాటించాల్సిన నియమ నిబంధనలపై బాలానగర్ సిఐ నర్సింహా రాజు వారికి సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమం లో, సిఐ నర్సింహా రాజు తోపాటు ఎస్ఐలు రాంనారాయణ్, హాజీ మియా, సరళ, ఏఎస్ఐలు ఆంజనేయులు, ప్రభాకర్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాలుగేళ్ల బాలికపై అత్యాచారం



జిల్లా కేంద్రంలోని ప్రేమ్‌నగర్‌లో నాలుగేళ్ల బాలికపై 50 ఏళ్ల వ్యక్తి అత్యాచారానికి పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఒకే ఇంట్లో అద్దెకు ఉన్న ఖాజా అనే వ్యక్తి ఇంటి పక్కనే ఆడుకుంటున్న నాలుగేళ్ల చిన్నారిపై కన్నేశాడు. శుక్రవారం ఎవరు లేని సమయంలో చిన్నారిని తన ఇంట్లోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడుతుండగా.. తమ పాప కనిపించలేదని వెతుక్కుంటూ వెళ్లిన తల్లి ఖాజా ఇంట్లో చూడగా అసలు విషయం బయట పడింది. విషయం తెలుసుకున్న పలువురు స్థానికులు నిందితుడిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు సమాచారం అందించారు. అయితే, పోలీసులు వచ్చే సమయానికి నిందితుడు పరారయ్యాడు. ఈ ఘటనపై టూ టౌన్ సిఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నామని తెలిపారు.

## శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి వేడుకలు..

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి సందర్భంగా రాఘవేంద్ర నగర్ లో సేవాలాల్ జయంతి ఉత్సవంలో శంకర్ నాయక్ ఆహ్వానం మేరకు జయంతి వేడుకలలో పాల్గొని సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రతి బంజారాలు జగదాంబ మాతను ఎలాంటి ప్రతిఫలమూ ఆశించకుండా పూజించాలనీ, మత్తు, దూమపానాలు శాపాలు వంటివని అయన బోధించారన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రజల కోసం చేసిన ఉద్యమాలలో ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులను అరికట్టడం వంటివి చేసారని, సన్మార్గంలో తన జాతిని నడిపించి భారత్ లోని దాదాపు 11 కోట్ల మంది బంజారాలకు ఆరాధ్య దైవంగా నిలిచారన్నారు. సంచార జాతివారైన వీరు రజాకార్లతో పోరాడారని, నవాబులు వారి ధైర్య సాహసాలకు మెచ్చి భూములను ఇనాములుగా ఇచ్చారని చరిత్ర చెబుతుందన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే కష్టపడి పనిచేయాలని, లక్ష్య సాధనకు నిరంతరం ప్రయత్నించాలని సందేశం ఇచ్చారన్నారు. సహాయ గుణం విరివిగా కలవారని, ధైర్యసాహసాలకు ప్రతీక అని, సేవాలాల్ మహారాజ్ ప్రవచనాలు కేవలం బంజారా సమాజానికే కాకుండా, సమాజంలోని ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా నిలిచాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్, శ్రీమతి కైలా, అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (16-02-2025)MADK_times of varha main (13-2).qxd 2/16/2025 6:13 AM Page 3



# గిరిజనులకు సేవలాల్ చేసిన సేవలు మరువలేనివి

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సమాజంలో బంజారా జాతి బిడ్డలను చైతన్యవంతం చేసేందుకు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త అభివర్ణించారు. శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో ఇంద్రాపూర్ సంతోష్ నగర్ లో నిర్వహించిన సేవాలాల్ జయంతి వేడుకలకు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు బంజారా ప్రజల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గిరిజనులకు చేసిన సేవలు మరువలేనివని, బంజారా జాతి బిడ్డల అభివృద్ధికి, వారిని చైతన్యం చేయడానికి తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయులు సేవాలాల్ మహారాజ్ అన్నారు. గిరిజనులు మధ్య, మాంసాలకు దూరంగా ఉండాలని జంతు బలిని వ్యతిరేకించి అహింసా సిద్ధాంతానికి పునాదులు వేసి బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయులని కొనియాడారు. హిందూ ధర్మ రక్షణలో సేవాలాల్ చేసిన కృషి మరువలేనిదని, బంజారా జాతిని ఏకం చేసి వారిని హిందూ ధర్మం వైపు నడిపిన హిందూ ధర్మరక్షకులు సేవాలాల్ మహారాజ్ అన్నారు. సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలకు గుర్తుగా పార్లమెంట్ లో అతని విగ్రహాన్ని ప్రతిష్టించాలని ఎంపీ ధర్మపురి అరవింద్ డిమాండ్ చేయడం గిరిజన బిడ్డలు సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, మోర్చా నాయకులు, సుందర్ సింగ్ రాథోడ్, మండల అధ్యక్షుడు నాగరాజు, మాజీ కార్పొరేటర్ నారాయణ, బీజేపీ నాయకులు ప్రభాకర్, కిరణ్, సాయి నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్ సందర్శించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతి రావు పూలె, గిరిజన సంక్షేమ హాస్టల్‌ను కలెక్టర్ శనివారం మధ్యాహ్నం భోజన సమయంలో సందర్శించి పరిశీలించారు. ముందుగా మహాత్మ జ్యోతి రావు పూలె హాస్టల్ లోని డైనింగ్ హాల్‌ను వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారాన్ని అడిగి తెలుసుకున్నారు, అక్కేడే వున్న 10వ తరగతి విద్యార్థి శశి మానేంద్రను సాయంత్రం అందించే స్నాక్స్ ఆహారం, చదువు గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గిరిజన సంక్షేమ హాస్టల్ బాయ్స్‌ను సందర్శించారు, డైనింగ్ హాల్ ను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మెనూ తెలుసుకున్నారు. టాయిలెట్లు, చేతులు కడిగే పంపు వద్ద వున్న అపరిశుభ్రమైనా వాతావరణం వెంటనే తొలగించాలన్నారు. పదవ తరగతి విద్యా ర్థులు,ప్రభాస్ పవన్ కళ్యాణ్, చరణ్ సాయిలతో మాట్లాడుతూ హాస్టల్ లో కల్పిస్తున్న సదు పాయాలపై, వారికి అందుతున్న ఆహారం,విద్య పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాలలోని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా సానిటేషన్ నిర్వహించాలని సూచించారు. షెడ్యూలు ప్రకారం విద్యార్థిని, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు.ప్రతి సబ్జెక్టు వారిగా ఉత్తమ ఫలితాలు సాధించుటకు సిబ్బంది కృషి చేయాలన్నారు.వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట సంబంధిత వసతి గృహాల ప్రిన్సిపల్, హాస్టల్ వెల్ఫేర్ అధికారి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి


సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 286 జయంతిని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అనంతారం వద్ద ఉన్న సేవలాల్ మహారాజ్ మందిరం వద్ద ఘనంగా జరుపుకోవడం జరిగింది. లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందూలాల్ మాట్లాడుతూ. సేవాలాల్ మహారాజ్ వేల మందిని ప్రభావితం చేసి, ప్రజలను సన్మార్గంలో నడిపించేందుకు కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ భీమా నాయక్, ధర్మనీబాయి దంపతులకు 1739, ఫిబ్రవరి 15న సేవాలాల్ జన్మించాడన్నారు. సేవాలాల్ మహారాజ్ మద్యం, మత్తు పదార్థాలు ముట్టకూడదని, మహిళలు భూమి మీద దేవతలు లాంటి వాళ్ళని, మహిళలను గౌరవించాలి, స్త్రీలను కించపరిచే మాటలు మాట్లాడకూడదని తెలియజేశారు. సేవాలాల్ మహారాజ్ ఒక గొప్ప వేశన లిస్టు గా, సోషియాలజిస్ట్ గా ఆంగోత్ చందులాల్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు బోడ లక్ష్మణ్ నాయక్, బోడ చందులాల్,మంజ్యాజి నాయక్,స్వామి నాయక్, అజ్మీర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ, ప్రజలు సహకరించాలి

**ఈడీఎం ప్రశాంత్**





టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

కొత్త రేషన్ కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ అని ప్రజలు సహకరించాలని ఈడీఎం ప్రశాంత్ అన్నారు. ఈఎస్డి కమిషనర్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు కొత్తగా ప్రవేశపెట్టిన రేషన్ కార్డ్ సేవ మరియు మీ సేవ కేంద్రాల పనితీరును పరిశీలించడానికి శనివారం ఈ డిస్టిక్ మేనేజర్ ప్రశాంత్, టీజీటీఎస్ డిఎం రఘుపతి మహబూబా బాద్ మున్సిపాలిటీ కేంద్రం వద్ద గల ప్రభుత్వ ఈసేవ సెంటర్ ను, బయ్యారం మండలంలోని మీ సేవా కేంద్రాలను, ఆధార్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మీసేవ ఆపరేటర్లందరూ వివిధ అవసరాల కోసం మీసేవ కేంద్రాలకు వచ్చే ప్రజల వద్ద నుండి అదనపు రుసుములు వసూలు చేయకూడదని, మీసేవ కేంద్రానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా ఉండాలని సూచించారు. ఎవరైనా నిర్ణీత రుసుము కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు మీసేవ కేంద్రాలలో ఏదైనా సమస్యలు ఎదుర్కొన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1100 కి ఫోన్ చేయడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వారు మీ సేవ కేంద్రాల్లో ప్రజలతో కొత్త రేషన్ కార్డులు మరియు రేషన్ కార్డుల్లో సవరణలు నిరంతర ప్రక్రియ అని అందరూ సహకరించాలని కోరారు

## నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను పరిశీలించిన ఐఎన్‌టియుసి నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్ర ఐఎన్టిసి మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల గణేష్ కుమార్, ఐఎన్టియుసి మండల ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ చాంద్ పాషా ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి రోడ్డు ఫారెస్ట్ ఆఫీసులో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నూతనంగా నిర్మాణం చిరు వ్యాపారుల కోసం జరుగుతుంది. ఈ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను రాష్ట్ర ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి బోయ రామచంద్రం, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య,చిరు వ్యాపారులతో ఇంటిగ్రేట్ మార్కెట్‌ని పరిశీలించడం జరిగినది. బోయ రామచంద్రం మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మునుగోడు కోమటిరెడ్డి రాజగోపాల్ ఆదేశాల మేరకు స్థానిక చిరు వ్యాపారుల కార్మిక సంఘంతో కలిసి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను పరిశీలించారు.ఈ మార్కెట్ నోటికి 50 శాతం కూడా పూర్తి కాలేదు త్వరలో ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు జరుగుతున్నందున రోడ్డు ఇరుపక్కల ఉన్న చిరు వ్యాపారులను తొలగించడం జరుగుతున్నది.ఆ మార్కెట్‌ని ఇంటగ్రికేట్ మార్కెట్లోకి మార్చడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు.మార్కెట్ పనులు అసంపూర్తితో ఉండడంతో త్వరలో ఈ పనులు పూర్తి చేసి చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని బోయ రామచంద్రం తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు బోదుల యాదగిరి,ఉపాధ్యక్షులు మహమ్మద్ చాంద్ పాషా,పింజర వినోద్,బంధారపు శివ,వలిగొండ బిక్షం,అలిసేరి బాలరాజ్,కడగంచి బీరప్ప,తదితరులు,పాల్గొన్నారు.

## గిరిజనుల ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. పట్టణంలోని డివిజనల్ కార్యాలయంలో శనివారం సేవలాల్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ సేవాలాల్ గిరిజను లను దైవ మార్గం నడిపించిన గొప్ప మనిషి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ కార్యాలయం సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.



## పందిళ్ళపల్లిలో కులాంతర వివాహం చేసిన ముదిరాజ్ పెద్దలు..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో ముదిరాజ్ పెద్దలు శనివారం కులాంతర వివాహం చేశారు. గ్రామానికి చెందిన లింగం రవి ,అత్తులూరి తేజశ్రీ ప్రేమించుకున్నారు. వీరిరువురు వేరువేరు కులస్తులు కాగా ఇరువురు కుటుంబ సభ్యులు ప్రేమ వివాహానికి ఒప్పుకోకపోవడంతో ప్రేమికులు చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబును ఆశ్రయించారు. దీంతో ప్రేమించుకున్న యువతీ, యువకుని తల్లితండ్రులను గ్రామ పెద్దలను పిలిచి వివాహానికి ఒప్పించారు. శనివారం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఇరువురి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా వివాహం చేశారు. వరుడు లింగం రవి ముదిరాజ్ కులస్తుడు కాగా వధువు తేజశ్రీ దాసరి కులానికి చెందిన యువతి. ఈ కులాంతర వివాహానికి గ్రామ ప్రజలందరూ హాజరై ఆశీర్వదించారు. ఆలయ పూజారి మారుతి సత్యనారాయణ శర్మ, పూజారి మారుతి సురేష్ శర్మ వివాహ వేడుక జరిపించారు. ఈ కార్యక్రమంలో వరుడు తల్లిదండ్రులు లింగం వెంకటేశ్వర్లు, తల్లి నరసమ్మ, వధువు తల్లిదండ్రులు అత్తులూరి రామ నరసయ్య, తల్లి అరుణ, ముదిరాజ్ కుల పెద్దలు లింగం వెంకటేశ్వర్లు, సింగారపు వీరభద్రం, మేకల సత్యనారాయణ ,మేకల ప్రసాదరావు, ఈర్ల బ్రహ్మయ్య, గ్రామ పెద్దలు బండ్ల రామయ్య, అత్తులూరి బ్రహ్మయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ మరువ లేనిది..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



విద్యార్థి దశ మరువలేనిదని, చదువుతో పాటు క్విజ్, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ముందంజలో ఉండాలని డాక్టర్ కళ్యాణ్ చక్రధర్ అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. పాఠశాల పూర్వ విద్యార్థి అయిన కళ్యాణ్ ప్రస్తుతం విజయవాడలో మంగళగిరి వద్ద ఉన్న సర్జికల్ అంకాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తున్నారు. పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చక్రధర్ మాట్లాడుతూ పాఠశాలలో ప్రతి సబ్జెక్టులోనూ క్విజ్ పోటీలు నిర్వహించే వారని అవే తన ఉన్నత చదువులకు బాట వేశాయని అన్నారు. చదువుతోపాటు సమాజంలో జరుగుతున్న ఇతర అంశాలపై కూడా అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఫాస్ట్ గవర్నర్ లక్ష్మి,బసవేశ్వరరావు, పాఠశాల కరస్పాండెంట్ కృష్ణ మోహన్, పి ఆర్ ఓ ఐ ఆర్ చక్రవర్తి, రాజశేఖర్, సువర్చల ,కల్పన ,తది తరులు పాల్గొన్నారు.

## సంగం తండాలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:





భారత దేశంలో 12 కోట్ల గిరిజనుల ఆరాధ దైవం సంత శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిసందర్భంగానసురుల్లాబాద్ మండలంలోని సంగం తండాలో సుందరంగా ముస్తాబాద్ అయినా జగదాంబ సేవాలాల్ రామారావు మహారాజ్మందిరాలు ప్రతి గడపగడపకు సేవలాల్ మహారాజ్ ఆశీస్సులు ఉండాలని పల్లకిసేవనునిర్వహించారు. 1739 ఫిబ్రవరి 15 నాడు ఆంధ్రప్రదేశ్ లో రాంజీ నాయక్ తండ గుత్తి బళ్ళారి లో భీమా నాయక్ ధర్మనియాడీల మొదటి సంతానం సంత శ్రీ సేవాలాల్ మహారాజ్ జన్మించారు. ఆనాడు భారత దేశంలో ఒకవైపు బ్రిటిష్ పాలనమరోవైపుమహమ్మదీయుల దండయాత్రతో నలిగిపోతున్న బంజారా జాతిని ఏకం చేసి మతమార్పిడి నుంచి దైవభక్తి, వ్యవసాయంచేయడం,పశుపోషన, మద్యపాన నిషేధం అహింస పలు విషయాలపై అవగాహన కల్పించి జాతిని ఏకం చేసిన బాల బ్రహ్మచారి సంత శ్రీ సేవాలాల్ మహారాజ్.నిజాం ప్రభుత్వానికి సరుకు రవాణా చేస్తూ తన దైవభక్తితో నిజాం ప్రభుత్వం నుంచి బంజారాహిల్స్ మహారాజ్ గంజ్ ప్రాంతాలను బంజారాలకు దానం చేశారు ఈరోజు ఆ ప్రదేశాలు భారతదేశంలోనే అత్యంత ఖరీదైన ప్రాంతంగా బంజారాహిల్స్ వెలుగుతుంది అది సేవాలాల్ మహారాజ్ యొక్క శక్తి స్వరూపం.భారతదేశంలో 12 కోట్ల బంజారాల చిరకాలకు కోరిక భారత ప్రభుత్వం సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి. అలాగే భారత పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో సంత శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించి బంజారా ఔన్నత్యాన్ని కాపాడాలని భారత ప్రభుత్వానికి బంజారా విన్నపం.భారత పార్లమెంట్ భూమి కూడా బంజారా బిడ్డ లకీషాబంజారాదే.ఈకార్యక్రమంలో సేవా సంఘ్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు,తండా వసూలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

TIMES OF VARTHA (16-02-2025)MADK_times of varha main (13-2).qxd 2/16/2025 6:13 AM Page 4

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
16-02-2025



# బొగ్గు గని కార్మికుల రక్షణ, సంక్షేమం, భద్రత లపై పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే

**బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



దేశవ్యాప్తంగా పనిచేస్తున్న బొగ్గు గని కార్మికుల రక్షణ, భద్రత, సంక్షేమం చూసే బాధ్యత పూర్తిగా ప్రభుత్వానిదేనని బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి తెలిపారు. అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) 19వ త్రైవార్షిక జాతీయ మహాసభలు ఫిబ్రవరి 12, 13న నాగపూర్ లో నిర్వహించగా, ఈ కార్యక్రమానికి బిఎంఎస్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి సురేందర్ కుమార్ పాండే, బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి లతో పాటు దేశంలోని 10 బొగ్గు సంస్థలు, సిఎంపిడిఐఎల్, నైవేలి నుండి సుమారు 800 మంది ప్రతినిధులు హాజరయ్యారని, ఈ సభలో పలు తీర్మానాలకు ఆమోదం తెలిపినట్లు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాసభ లలో కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సిఎంపిఎఫ్) కార్యాలయం ప్రక్షాళన చేయాలని, కార్మికులందరికీ అన్ లైన్ సేవలు అందించాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా కోల్ మైన్స్ పెన్షన్ ఫండ్ లో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం సిబిఐ చే దర్యాప్తు జరిపించాలని, డిహెచ్ఎఫ్ఎల్ లో పెట్టుబడి పెట్టిన నాన్ కన్వర్టబుల్ డిబెంచర్స్ 1390.25 కోట్ల రూపాయలు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ లీజింగ్ ఈ ఫైనాన్షియల్ సర్వీసులో పెట్టిన 727.67 కోట్ల రూపాయలు, రిలయన్స్ క్యాపిటల్ లో పెట్టిన 150 కోట్ల రూపాయిలు పెట్టుబడులు పెట్టగా, ఆ సంస్థలు దివాల తీయడంతో తిరిగి చెల్లించలేదని, ఈ విషయంలో సిఎంపిఎఫ్ అధికారులు సరైన సమయంలో స్పందించకపోవడం వలన కార్మికుల సొమ్ము రాబట్ట లేకపోయారని ఆరోపించారు. ఈ విషయంపై సిబిఐ చేత దర్యాప్తు చేసి, కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి, కార్మికుల సొమ్ము రాబట్టి, అది బాధ్యులైన అధికారులను శిక్షించాలని మహాసభలో తీర్మానించారన్నారు. బొగ్గు పరిశ్రమలలో రోజురోజుకు పర్మనెంట్ కార్మికులను తగ్గించి, ఉత్పత్తి పెంచుతూ, కాంట్రాక్ట్ కార్మికుల చేత వెట్టిచాకిరి చేయిస్తూ, కనీస సౌకర్యాలు, వేతనాలు, సామాజిక భద్రతలను ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 1990లో కోల్ ఇండియా లిమిటెడ్ లో 6.5 లక్షల మంది కార్మికులు ఉండగా, ప్రస్తుతం 2.7 లక్షల మంది కార్మికులు కార్మికులు ఉన్నారని, 2023-24 లో 774 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగిందని తెలిపారు. ప్రతి సంవత్సరం 10 శాతం ఎక్కువ ఉత్పత్తి లక్ష్యం నిర్ణయిస్తున్నారని, యాంత్రికరణ పేరుతో పర్మనెంట్ కార్మికులను తగ్గించి, కాంట్రాక్ట్ కార్మికులను పెంచడం వలన రాబోయే రోజుల్లో కార్మికుల్లో అశాంతి ఏర్పడే అవకాశం ఉందన్నారు. పర్మనెంట్, కాంట్రాక్ట్ కార్మికులు నిష్పత్తి సగానికి సగం ఉందని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు పర్మనెంట్ కార్మికులకు లభించే అన్ని సదుపాయాలు, హక్కులు కల్పిస్తూ, కనీస వేతనం బొగ్గు గని కార్మికులకు షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ నిర్ణయించాలన్నారు. అప్పటివరకు కనీస వేతనం అందరికీ హై పవర్ కమిటీ వేతన చెల్లించి, గ్రాట్యుటీ, పెన్షన్, సిఎంపిఎఫ్, ఈఎస్ఐ, పీఎంఈ, సామాజిక భద్రత కల్పించాలని మహాసభలలో తీర్మానించారని తెలిపారు. మహాసభలో అదేవిధంగా బొగ్గు గనులలో తరుచూ జరుగుతున్న ప్రమాదాలపై సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారని తెలిపారు. 2021లో 29, 2022లో 20, 2023లో 29, 2024లో 25 దుర్ఘటనలు జరిగాయన్నారు. అంతర్జాతీయ సేఫ్టీ రూల్స్ ప్రకారం, డిజిఎంఎస్ నిబంధనల ప్రకారం బొగ్గు గనులలో పనులు నిర్వహించడం లేదని ఆరోపించారు. సమస్యలపై ప్రతినిధుల సమావేశంలో చర్చించిన, అధికారులు చర్యలు తీసుకోవడం లేదని, ప్రభుత్వం స్పందించి ,కేంద్ర బొగ్గు గనుల కార్యదర్శి నిర్దేశించిన ప్రకారం జీరో యాక్సిడెంట్ పొటెన్షియల్ తీసుకురావాలని తీర్మానించారన్నారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సామాజిక భద్రత కింద గరిష్టంగా ప్రజలకు 4000 వేల రూపాయలు పెన్షన్ ఇస్తుందని, బొగ్గు గని కార్మికుల కాంట్రిబ్యూటెడ్ పెన్షన్ కింద వెయ్యి రూపాయలు కనీసంగా చెల్లించడం సోషల్ అండ్ అన్ జస్టిస్ అవుతుందని, కనీస పెన్షన్ పది వేల రూపాయలు చెల్లించాలని తీర్మానించారని వివరించారు. పెన్షన్ కు వైద్య సదుపాయాలు, ఎం ప్యానల్ ఆసుపత్రులను ఎక్కువగా పెంచాలని తీర్మానించారని తెలిపారు. పై సమస్యలు పరిష్కారానికి అవసరమైతే ఆందోళన కార్యక్రమాలు చేయాలని సమావేశంలో తీర్మానించడం జరిగిందన్నారు.

# హిందూ ధర్మాన్ని పాశ్చాతా సంస్కృతిని కాపాడిన వ్యక్తి సంతు సేవలాల్..

**బంజారా జాతిని ఒక తాటిపైకి తీసుకువచ్చిన మహా వ్యక్తి.**

**తాసిల్దార్ కూరపాటి అనంతరాజు..,డిటి వీరభద్ర నాయక్**

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని





భారత హిందూ ధర్మాన్ని పాశ్చాత్తా సాంస్కృతి సాంప్రదాయాలను బంజారాల జీవన విధానానికి అస్తిత్వానికి సాంప్రదాయాలకు ఆటంకం కల్పించిన ఆంగ్లేయుల పరిపాలన పై వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడు సంత సేవాలాల్ అని చింతకాని తాసిల్దార్ కూరపాటి అనంతరాజు, డిప్యూటీ తాసిల్దార్ వీరభద్ర నాయక్ లు తెలిపారు. శనివారం మండల పరిధిలో వందనం గ్రామంలో సేవాలాల్ 286వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యా ఆయన మాట్లాడుతూ బంజారా జాతిని మొత్తాన్ని ఒకదాటిపై తీసుకొచ్చి నడిపించిన వ్యక్తి బంజారా తీగల సంక్షేమ నికై తన జీవితాన్ని త్యాగం చేసిన మహామనిషి సంతు సేవాలాల్ అని తెలిపారు. బంజారా జాతి బిడ్డలందరూ ఆయనను జాతిపితగా పిలుచుకుంటారు సేవాలాల్ జననం ఫిబ్రవరి 15,1939లో భీమా నాయక్ ధర్మని బాయ్ పుణ్య దంపతులకు అనంతపురం జిల్లా గుత్తి సమీపంలో రాజీవ్ నాయక్ తండాలో జన్మించారని తెలిపారు. ఆయన హిందూ ధర్మం యొక్క గొప్పతనం ప్రజలకు తెలియపరుస్తూ హిందూ ధర్మం లో చొరబడిన పాశ్చాత్తా దురాచారాలను రూపుమాపుటకు ఎంతోగానో కృషి చేశారన్నారు సేవాలాల్ మహారాజ్ సంక్షేమం కొరకు తన బ్రహ్మచారిగా జీవించారని, జీవితంలో జీవించి నన్ని రోజులు ఎలాంటి ప్రలోభాలకు, వ్యామోహాలను లొంగిపోకుండా నమ్మిన సిద్ధాంతాల కోసం గౌతమ బుద్ధుని బోధనల వల్లే శాంతియుతంగా ఉండాలని జీవాహింస చేయరాదని కోరికలు మనిషి వినాశనంకు దారి తీస్తాయని బంజారా లు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని. జీవితాన్ని ఒక అర్థం ఉండేలా జీవించాలని తెలిపారు. కలరా వ్యాధి వ్యాపించి లక్షల ప్రాణాలు కోల్పోయి హైదరాబాదు నగరం అల్ల కొల్లోలంనికి గురైంది. అప్పుడు సేవాలాల్ అనే రకాల వ్యాధులకు తన యొక్క మేధా సంపత్తితో మందులను కొనుక్కొని ఆ కాలంలో భయంకరమైన వ్యాధులను నయం చేయగలిగిన సత్తా కలిగిన వ్యక్తి సేవాలాల్ అన్నారు. ఒకపక్క ప్రజల ప్రజల ప్రాణాలను మరోపక్క నిజాం ప్రభువుల ప్రాణాలను కాపాడినందుకుగాను, సేవాలాల్ చిత్రలేఖనం (ఫోటో) గీయించి ఆయనకు బహుకరించారన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ సోయా రఘు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుపాల్గొన్నారు.

**వందనం నూతన గ్రామ కమిటీని ఎన్నిక...**

వందనం బంజారాల గ్రామ కమిటీ అధ్యక్షుడు లకావత్ నాగులు, కార్యదర్శి లకావత్ రమేష్, కానిస్టేబుల్ లకావత్ శ్రీను , సీతారాములు, సోమయ్య, లాల్ బాబు, రామ లక్ష్మయ్య, లకావత్ అరుణ, భారతి, సుజాత ప్రమీల, కృష్ణవేణి, అధికారులు పాల్గొన్నారు.

# గురుకుల బాలికల పాఠశాలలో కిడ్నాప్ కలకలం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలో సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో కిడ్నాప్ కలకాలం రేపింది. గురుకుల బాలికల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని సుషిత వాళ్ల నాన్న ఆరోగ్యం బాగాలేదని, పెదనాన్న కుమారుడు సంజయ్ భార్గవ్ సూచిత సుమాయమాటలు చెప్పి బైక్పై కూర్చోబెట్టుకొని హైదరాబాద్ వైపు వెళ్ళాడు. మొండి సడక్ వద్ద బైక్ టైర్ పంచర్ కావడంతో బైక్ ఆపి పంచర్ చేస్తుండగా స్థానికులకు అనుమానం వచ్చి అమ్మాయి అన్నకు ఫోన్ చేశారు. దీంతో అదేమీ లేదు, అమ్మాయిని జాగ్రత్తగా చూసుకోండి, నేను వస్తున్నానని చెప్పడంతో కిడ్నాప్ చేస్తున్నట్లు అనుమానం వచ్చి స్థానికులు చితకబాది పోలీసులకు అప్పగించారు. ఈ సంఘటన జరగడానికి ముఖ్య కారణం హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యమేనని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. గతంలో కూడా ఇలాంటి సంఘటన జరిగినప్పటికీ గురుకుల పాఠశాల సిబ్బంది తమ తీరు మార్చుకోవడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా తమ హాస్టల్ పిల్లల పట్ల శ్రద్ధ చూపి ,ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని పాత బాన్సువాడ హనుమాన్ మందిరం ఆవరణలో శనివారం రాత్రి శ్రీ హనుమాన్ దీక్ష సేవాసమితి బాన్సువాడ మండల అధ్యక్షుడు, ఆలయ కమిటీ కోశాధికారి, గాండ్ల తేలి ఉమా మహేష్ కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో సామూహిక హనుమాన్ చాలీసా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు పిల్లలు, పెద్దలు, యువకులు, మహిళలు, అందరు స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో తరలివచ్చి సామూహిక హనుమాన్ చాలీసా ఉత్సవంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శనివారం రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించడం జరుగుతుందని, హనుమాన్ భక్తులు, హిందూ బంధువులు, అందరూ పెద్ద సంఖ్యలో హాజరై శ్రీ ఆంజనేయ స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అర్సపల్లి వెంకట్ రెడ్డి, తో పాటు హనుమాన్ మాల ధరించే స్వాములు, మహిళలు, పిల్లలు, యువకులు, హనుమాన్ భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఏరియాలో చేరికలతో బలపడుతున్న సిఐటియు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



గత కొంతకాలంగా ఏరియాలో ప్రతిపక్షంగా సిఐటియు చేస్తున్న ఆందోళనలను గమనించిన పలువురు ఇతర యూనియన్ లకు చెందిన కార్మికులు యూనియన్ లో చేరడంతో ఏరియాలో యూనియన్ మరింత బలోపేతం అవుతుందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి తెలిపారు. శుక్రవారం ఏరియా సివిల్ డిస్ట్రిబ్యూషన్ కార్యాలయంలో సివిల్ విభాగం యూనియన్ పిట్ కార్యదర్శి రాజ్ కుమార్ నాయకత్వంలో కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు కార్మికులు యూనియన్ లో చేరారు. ఈ కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, యూనియన్ లో చేరిన ఫిట్టర్ కే శ్రీనివాస్, పంపు ఆపరేటర్లు సత్తయ్య, మహేందర్, వాల్వ్ ఆపరేటర్ బి కుమారస్వామి, శంకర్ లతో పాటు రాజశేఖర్ రెడ్డి, ప్రవీణ్, సాంబశివుడు లకు యూనియన్ కండువాలు కప్పి, సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో గెలిచిన సంఘాలైన ఏఐటియుసి, ఐఎన్టియుసి నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను స్ట్రక్చరల్ సమావేశాల్లో మాట్లాడి పరిష్కరించాల్సి ఉండగా, ఎన్నికల కోడ్ ఉన్నదని ఇప్పుడు దాటవేస్తున్నారని, కోడ్ లేని సమయంలో ఎందుకు మాట్లాడి పరిష్కరించలేదని ప్రశ్నించారు. ఇప్పటికే సొంతింటి కల నెరవేరుతుందని పలువురు కార్మికులు క్వార్టర్లు ఖాళీ చేయకుండా ఉంటున్నారని, వెంటనే సమస్య పరిష్కారానికి గెలిచిన సంఘాలు ప్రభుత్వం, యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి, అమలు చేయించాలని డిమాండ్ చేశారు. సివిల్ కార్మికుల సిబ్బంది కొరతను తీర్చాలని, వారి డిసిగ్నేషన్ కు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించాలన్నారు. మహిళలను డిపార్ట్మెంట్లోకి తీసుకుంటామని చెబుతున్న యాజమాన్యం దానివలన ఆక్టింగ్ ప్యానెల్ లో ఉన్న కార్మికులకు ఇబ్బంది రాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షుడు రామగిరి రామస్వామి, సీనియర్ నాయకులు అలవల సంజీవ్, ఆర్గనైజర్లు సంకె వెంకటేష్, డి సురేష్, కే శ్రీనివాస్, నాగరాజు, కాంటాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్, సివిల్ కార్మికులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలను తెలుసుకుంటున్న విద్యార్థి సంగం నాయకులు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:





బాన్సువాడ డివిజన్ పరిధిలోని పిట్లం, పెద్ద కొడపగల్ బాలుర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వసతి గృహాలను శనివారం రోజున పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు బాల్ రాజ్, తెలంగాణ స్టూడెంట్ పరిషత్ మావురం శ్రీకాంత్ సందర్శిస్తూ విద్యార్థులతో మమేకమై మీకు ఎటువంటి సమస్యలు ఉన్న విద్యార్థి నాయకులుగా మేము మీ వెంటే ఉన్నామంటూ వారితో మాట్లాడుతూ మీకు ఆహార నాణ్యతలో లోపాలు గాని కాలకృత్యాలు తీర్చుకోవడంలో నీటి సమస్యలు గానీ రెగ్యులర్ మెనూ ప్రకారం మీకు భోజన వసతులను అందిస్తున్నారా లేదా అని అడగగా పిట్లం sc బాలుర వసతి విద్యార్థులు మాకు కాలకృత్యాలు తీర్చుకునే విషయంలో, పులిహోర పప్పు చారు పులుసు అసలు బాగోలేదని తాము ఎన్నిసార్లు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కి చెప్పినప్పటికీ వాయిదా వేసుకుంటూ విద్యార్థులను ఇబ్బందికి గురిచేస్తున్నారని తమ ఆవేదనను పిడిఎస్యు బాలరాజ్ , టి ఎస్పీ మావురం శ్రీకాంత్ లకు విద్యార్థులు తెలియజేశారు. పిట్లం మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్లో విద్యార్థులకు ఉన్న ఇబ్బందికర పరిస్థితులను షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి గమనించి వెంటనే వారి సమస్యలను పరిష్కరిస్తూ ఈ సమస్యలకు కారణమైన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ పైన కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం.

# సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకల్లో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ గ్రామీణ మండలం పోచారం తండా, రాంపూర్ తండా గ్రామస్థులు ఏర్పాటు చేసినటువంటి "సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి" ఉత్సవాలకు ముఖ్య అతిధిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారంశ్రీనివాసరెడ్డి ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ..శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి 286వ జయంతి సందర్భంగా బంజారా సోదర, సోదరీ మణులకు పేరుపేరునా శుభాకాంక్షలు. సేవాలాల్ మహారాజ్ వ్యక్తి కాదు శక్తి, స్వయంగా దేవుడు,ఎన్నో మహిమలు, అద్భుతాలు చేశారు. జన్మించిందిబంజారాకుటుంబంలో అయినా సేవాలాల్ మహారాజ్ సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలిచారు. అందరికీ దేవుడు.వారి సందేశం, బోధనలు, సూచనలు నాటికి, నేటికీ అందరికీ ఆదర్శం, ఆచరించాలి.సేవాలాల్ మహారాజ్ సూచించిన మార్గం నేటి సమాజానికి, ముఖ్యంగా యువకులకు ఆదర్శం.సేవాలాల్ మహారాజ్ సూచించిన మార్గంలో మనం నడవాలి.నియోజకవర్గంలోని ప్రతి తాండాలో శ్రీ జగదాంబ, శ్రీ సేవాలాల్ మహారాజ్ ల గుడులకు నిధులను మంజూరు చేయించి నిర్మించుకున్నాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, బంజారా సోదర, సోదరీమణులు, తదితరులు, పాల్గొన్నారు.

# మహానుభావుడు సంత్ సేవాలాల్ మహారాజ్

**గుడుగుట్ల శ్రీనివాస్**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



నేడు బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా ఆ మహాత్ముడికి శతకోటి వందనాలు.ఈ కార్యక్రమం సందర్భంగా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గుడు గుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ హిందూధర్మం గొప్పతనం తెలియజేయడానికి జన్మించిన మహానుభావుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని అదే విధంగా దైవ భక్తితో, ధర్మ మార్గంలో బంజారాలను నడిపించిన మహానుభావుడు, ధర్మం, నైతికత, సమానత్వాన్ని బోధించిన గొప్ప తత్వవేత్త,బంజారాల హక్కుల కోసం పోరాడిన యోధుడు అని ఆయన కొనియాడారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్





కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి జాతీయ రహదారి 44 గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ వద్ద శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఒకరు మృతి చెందగా మరోకరికి తీవ్ర గాయాల య్యాయి. వివరాల్లోకి వెళితే.. పోలీసుల, స్థానికుల కథనం ప్రకారం నిజామాబాద్ జిల్లా వెల్పూర్ మండలం కుకునూర్ గ్రామానికి చెందిన ర్యాడ గంగాధర్, (45) వ్యక్తి దుబాయ్ నుండి ఇంటికి వస్తూ, హైదరాబాద్ లో హాస్టల్ లో ఉ ంటున్న తన కూతురు లహరి (17)ను కార్ లో ఎక్కించుకొని ఇంటికి వస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. గంగాధర్ కార్ ను వేగంగా నడుపగా అదుపు తప్పి బస్సును వెనుక వైపు డీ కొట్టింది. ప్రమాదం లో కారు నడుపుతున్న గంగాధర్ అక్కడికక్కడే మృతి చెందాగా, కూతురు లాహిరి కి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే ఆమెను హైదరాబాద్ లోని వెల్ నెస్ హాస్పిట ల్ కు తరలించారు. మృతుని తమ్ముని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

TIMES OF VARTHA (16-02-2025)MADK_times of varha main (13-2).qxd 2/16/2025 6:13 AM Page 5

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
16-02-2025


# దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కొరకు ప్రత్యేక శిబిరాలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణములను ఉచితంగా పంపిణీ చేసేందుకు జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ, అలింకో సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శనివారం ప్రకటనలో తెలిపారు. జైపూర్, నస్పూర్, మంచిర్యాల, హాజీపూర్ మండలాల వారికి ఫిబ్రవరి 17న మంచిర్యాల పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్, చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి, భీమారం మండలాల వారికి ఫిబ్రవరి 18న చెన్నూర్ పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్, బెల్లంపల్లి, తాండూర్, కాసిపేట, నెన్నెల, భీమిని, కన్నెపల్లి, మందమర్రి రూరల్, అర్బన్ ప్రాంతాల వారికి ఫిబ్రవరి 19న బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల రైతు వేదిక, లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల వారికి ఫిబ్రవరి 20న లక్షెట్టిపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శారీరక దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్, మూడు చక్రాల రిక్షా, వీల్ చైర్, చంక కర్రలు, చేతి కర్రలు, బదిరులకు (మూగ, చెవిటి) శ్రవణ యంత్రాలు, అంధులకు ప్రత్యేక మొబైల్ ఫోన్లు, చేతి కర్రలు, మానసిక దివ్యాంగులకు ప్రత్యేక కిట్లు అందించడం జరుగుతుందన్నారు. బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్ పొందేందుకు 80 శాతం వైకల్యం, ఇతర సహాయ ఉపకరణాలకు 40 శాతం ఆపైన తప్పనిసరిగా ఉండాలని, యుడిఐడి కార్డు, కార్డు నమోదు రశీదు నకలు ప్రతి, సదరం వైద్య ధృవపత్రము, జిల్లా మెడికల్ బోర్డు, అప్పిలేట్ మెడికల్ బోర్డు జారీ చేసిన వైద్య ధృవీకరణ పత్రము నకలు ప్రతి, ఆధార్ కార్డు, కార్డు నకలు ప్రతి, సంబంధిత తహశీల్దార్ చే పొందిన ఆదాయ ధృవపత్రము గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల 50 వేల రూపాయలకు మించి ఉండరాదని, దరఖాస్తుదారుని వయస్సు 16 సంవత్సరాల కంటే తక్కువ ఉండరాదని, ఒక్కొక్క దరఖాస్తుకు 2 చొప్పున వైకల్యం కనపడే విధంగా ఉన్న ఫొటోలు జత చేయాలని సూచించారు. నిర్ణీత తేదీలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్యాంప్ కు హాజరయ్యే వారు తప్పనిసరిగా సదరం ధృవపత్రంతో పాటు యుడిఐడి కార్డు ఉండాలని, లేని వారు ఆన్లైన్లో https://www.swavlambancard.gov.in/ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసిన రశీదు తీసుకొని రావాలన్నారు. గత 3 సంవత్సరాల కాలంలో శాఖ ద్వారా ఏ రకమైన సహాయ ఉపకరణాలు పొందిన యెడల వారికి ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ 6300556075, 8688531109 లను సంప్రదించవచ్చునని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మానవత్వం చాటిన హెూంగార్డు దాసరి శ్రావణ్ కుమార్

### సిఐ చేతుల మీదుగా వృద్ధ దంపతులకు ఆర్థిక సహాయం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పేదరికంతో బాధపడుతున్న వృద్ధ దంపతులకు సహాయం అందించి పట్టణ పోలీస్ స్టేషన్లో హెూం గార్డుగా విధులు నిర్వహిస్తున్న దాసరి శ్రావణ్ కుమార్ మానవత్వాన్ని చాటుకున్నారు. జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణం సింగరేణి ఏరియా ఆసుపత్రి సమీపంలో నివాసముంటున్న అటకాపురం రాజం, రాజేశ్వరి ల దీనస్థితి పై ఇటీవల వివిధ పత్రికలో వచ్చిన వార్తాపత్రిక కథనాలకు స్పందించిన హెూం గార్డు శ్రావణ్ కుమార్ తనతోపాటు మరికొంత మంది దాతలను సహాయంతో సేకరించిన 8005 రూపాయల నగదును, 75 కిలోల బియ్యాన్ని, నిత్యవసర సరుకులను, దుప్పట్లు, పండ్లను శనివారం మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి చేతుల మీదుగా వారి నివాసంలో వృద్ధ దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ చేతికి అందించిన కొడుకు మృతిచెందగా, భార్య పక్షవాతంతో బాధపడుతుండగా, ఒక చెయ్యి లేని రాజం దీనస్థితిని తెలుసుకొని, ముందుకొచ్చి సహాయం అందించడం అభినందనీయమని తెలిపారు. దాతలు ముందుకు వచ్చి వారికి సహాయం అందించాల్సిందిగా కోరా రు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, దాతలు ఎవరైనా వృద్ధ దంపతులకు తమ సహాయ సహకారాలు అందించాలంటే ఫోన్‌పే నెంబర్ 9393941940ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల గౌతం చారి, వంశీ, ఎండి సద్దాంలు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఫోరం పునర్వ్యవస్థీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టీఎన్జీవో భవనంలో శనివారం టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మండల పంచాయతీ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి బాపూరావు, కార్యదర్శి అజ్మత్ ఆలీ లు ఎన్నికల అధికారుల వ్యవహరించగా, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఫోరం ను పునర్వ్యవస్థకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2019లో ఉద్యోగంలో చేరి, ఇటీవల రెగ్యులర్ అయిన వారికి సైతం జిల్లా కార్యవర్గంలో స్థానం కల్పించడం జరిగిందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా పూదరి నరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా లకావత్ శ్రీనివాస్ నాయక్, అసోసియేట్ అధ్యక్షులుగా తాజ్, శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మధు, వరప్రసాద్, సుజాత, జాయింట్ కార్యదర్శులుగా వంశీ కృష్ణ, రాజశేఖర్, శ్రీవిద్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కృష్ణమూర్తి, కార్యాలయ కార్యదర్శిగా వెంకటరమణ, స్పోర్ట్స్ కార్యదర్శిగా అభిలాష్, ఈసీ సభ్యులుగా కిరణ్, కల్పన, మధు, శ్రీనివాస్ రెడ్డి లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఫోరం నూతన కార్యవర్గాన్ని శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, జిల్లా సభ్యులు నాగరాజు, శ్రీనివాస్, సుమన్, విద్యాలత, క్రాంతి, పద్మనాభం, దివాకర్, సత్యనారాయణ, సనంద, వెంకటస్వామి, సురేష్, రాజేష్, సతీష్, అశోక్ లు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి

### గిరిజన బిడ్డలకు శుభాకాంక్షలు..ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గ మియపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండాలో నిర్వహించిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకల్లో పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బంజారా సోదరులను కలవడమంటే కాంగ్రెస్ కుటుంబ సభ్యులను కలుసుకున్నంత ఆనందంగా ఉందని,1976లో ఇందిరమ్మ నాయకత్వంలో బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చారు.రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఉద్యోగాల్లో బంజారాలు కీలక పాత్ర పోషిస్తున్నారని,దామాషా ప్రకారం నిధులు కేటాయించిన ఘనత సోనియాగాంధీ దే దొరల రాజ్యం పోవాలి.. పేదల రాజ్యం రావాలని మీరు నినదించారు.మీ ఆశీర్వాదంతో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని,అన్ని తండాల్లో పాఠశాలలు నిర్మించే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది.చదువులను తండాకు తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేందర్ గౌడ్,మనెపల్లి సాంబశివరావు, తిరుపతి, యాలమంచి ఉదయ్ కిరణ,రవి కుమార్,ప్రభాకర,రెహమాన్, గోపాల్ నాయక్,బాలు నాయక్, శివ,రవి,తండా ప్రజలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాగులవంచలో గ్లామర్ బైక్ చోరీ..

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగులవంచలో ప్రధాన కూడలి తురక లక్ష్మణ్ కు చెందిన TS04 ED 6085 గ్లామర్ (రెడ్) బైక్ శనివారం తెల్లవారుజామున చోరీ గురైంది. చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ నాగులమీరా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అదుపులోకి ఆర్మీ జవాన్ బూదాల మనోజ్ : వైరా ఏసీపీ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ఆర్మీ జవాన్ బూదాల మనోజ్ అనే వ్యక్తి ఆర్మీ విధులకు వెళ్లకుండా గైరుహాజరై తప్పించుకొని తిరుగుతున్న నేపథ్యంలో ఆర్మీ అధికారులు డిజెక్టర్ ఉత్తర్వులు మరియు పట్టుకునేందుకు వారెంట్ జారీ చేశారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 14 న బూదాల మనోజ్ ను అదుపులోకి తీసుకొని హైదరాబాదు లోని ఆర్మీ హెడ్ క్వార్టర్స్ లో అప్పగించినట్లు వైరా ఏసీపీ రహెమాన్ తెలిపారు. గతంలో కూడా విధులకు వెళ్లకుండా గైరుహాజరై తప్పించుకొని తిరుగుతున్న నేపథ్యంలో ఆర్మీ అధికారులు అప్పగించినప్పటికి పారిపోయి వచ్చారని తెలిపారు. అంతేకాకుండా ఇతని పై ఓ యువతిని లైంగికంగా వేధించిన కేసుతో పాటు భార్య వేధింపులకు గురి చేసినటువంటి పలు క్రిమినల్ కేసుల్లో నిందుతుడుగా ఉన్నాడని వైరా ఏసీపీ తెలిపారు. ఇది ఇలా ఉండగా నాగులవంచ పెట్రోల్ బంక్ వద్ద జరిగిన దాడి కేసులోనిందుతుడిగా విచారణ నిమిత్తం చింతకాని పోలీస్ స్టేషన్ వచ్చిన బూదాల మనోజ్ పై పలువురు స్టేషన్ ఆవరణలోనే దాడి చేశారని మనోజ్ ఇచ్చిన ఫిర్యాదుపై ఇద్దరి నిందుతులపై అట్రాసిటి కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. ఏలాంటి ఆరోపణలకు తావు లేకుండా పూర్తి నిష్పక్షపాతంగా విచారణ కొనసాగుతున్నప్పటికీ బూదాల మనోజ్ అనే ఆర్మీ జవాన్ ఉద్దేశ్యపూర్వకంగా సామజిక మాధ్యమాలలో స్థానిక పోలీసులపై అసత్య ఆరోపణలు చేస్తూ పోలీసుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తించడం సరికాదని అన్నారు. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిని ఉపేక్షించబోమని, ఏసీపీ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# కులగణన సర్వేకు చట్టబద్ధత కల్పిస్తాం

(మొదటి పేజీ తరువాయి)..

ఎవరికి ఎంతో వారికి అంత రావాలని అభిలషించారని అన్నారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా, రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కులగణన సర్వే చేస్తామని ఇచ్చిన హామీ మేరకు తమ ప్రజా ప్రభుత్వం లక్ష మంది ఉద్యోగులతో 150 ఇండ్లకు ఒకరు చొప్పున కుల సర్వే నిర్వహించిందని తెలిపారు. తాము 100 శాతం సర్వే చేశామని ఎప్పుడూ చెప్పలేదన్నారు. పూర్తికాని సర్వేలో భాగంగా 3.1 శాతానికి గాను 3 లక్షల 54 వేల ఇండ్లు మిగిలిపోయాయని, దీనిలో హైదరాబాద్ నగరంలోనే 2 లక్షల 50 వేల ఇండ్లు ఉన్నాయని అన్నారు. ఈనెల 16 నుండి 28వ తేదీ వరకు మరో అవకాశం కల్పిస్తున్నామని, వీలైతే హైదరాబాద్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి నాయకులు తెలంగాణ జనాభా లెక్కలలో ఉండాలని, ప్రజలను చైతన్యపరచి సర్వేలో పాల్గొనేలా చూడాలని హితవు పలికారు. సర్వేలో సమాచారం ఇవ్వకుండా, స్పందించకుండా ఏది పడితే అది మాట్లాడడం మంచిది కాదని మండిపడ్డారు. రాష్ట్ర జనాభా లెక్కలలో 56 శాతం బిసిలు ఉన్నా వారికి 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని తెలిపామని, దానికి అనుగుణంగా కేబినెట్ తీర్మానం చేయబోతున్నామని వెల్లడించారు. కేబినెట్ తీర్మానంతోపాటు శాసనసభలో చట్టం తీసుకొస్తామని అన్నారు. రాజకీయ, విద్య, ఉపాధి అవకాశాలలో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ల అంశానికి మద్దతు ఇస్తున్నారా, వ్యతిరేకిస్తున్నారా బిజెపి నేతలు తేల్చిచెప్పాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్లకు బిజెపి రాష్ట్ర నాయకులు కేంద్రం నుండి అన్ని రకాల చట్టపరమైన చర్యలు తీసుకునే క్రియాశీలకమైన పాత్ర పోషిస్తే బలహీన వర్గాలు మీ పట్ల ఆలోచిస్తాయని అన్నారు.

# పాలకుల తీరుతో ప్రజల బాధలు తీరేనా

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో విధించిన కోతలు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో కోతలతో ప్రజల బాధలు తీరేనా అని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి ప్రశ్నించారు. జిల్లాలోని జన్నారంలో సిపిఎం నేత కొండగొర్ల లింగన్న అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం జన్నారం మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంకె రవి మాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ పథకానికి, సంక్షేమ పథకాలకు, విద్యా, వైద్యం కోసం నిధులు కేటాయించకుండా, ఉన్నవాటికి తగ్గించి, ప్రభుత్వం అండతో దేశాన్ని దోచుకుంటున్న బడా కార్పొరేట్ లకు లక్షల కోట్ల రూపాయలు ఇస్తూ, తమ దేశభక్తి ఎవరి మీద ఉందో నిరూపించుకుంటున్నారో తేటతెల్లం అవుతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు జరపడంలో కేవలం దరఖాస్తులు పెట్టించే హడావుడి కార్యక్రమంలో మిగిలిపోయిందని విమర్శించారు. ఇప్పటికైరెండుసార్లు ప్రజాపాలన పేరుతో దరఖాస్తులు పెట్టించుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా జన్నారం మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జన్నారం మండల కార్యదర్శి కనికరపు అశోక్, నాయకులు కొండగొర్ల లింగన్న, ఒడిపెల్లి ప్రమీల, పోతు విజయ, ఆత్రం రాజు, ఎస్కే అబ్దుల్లా, అంబటి లక్ష్మణ్, దాసండ్ల రాజన్న, గడ్డం విజయ్ లు పాల్గొన్నారు.

# మూగజీవాలకు ఆరోగ్య పరీక్షలు..

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల కొత్తపల్లిలో ఎస్ ఎం ఎఫ్ జి గ్రామ శక్తి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ వారి సహకారంతో, పశు వైద్య మరియు పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో, పశు వైద్య డాక్టర్ ఉమామ సాహెర్, మూగజీవాలైన ఆవులు, మేకలు, గొర్రెలు, గేదెలు, మొదలగు వాటికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులను అందించారు. పశువులకు గర్భకోశ వ్యాది నివారణ కోసం చికిత్సలు చేసి, పశువులు సహకాలంలో ఎదగవచ్చేలా చికిత్సలు చేసి, పాడి రైతులకు కృత్తిమ గర్భధారణ యొక్క ప్రాముఖ్యత, ఆడ దూడలకు సెమెన్ ప్రాముఖ్యత, దూడల పెంపకం గురించి తగు సూచనలు చేశారు.కార్యక్రమంలో పశు వైద్య డాక్టర్ ఉమామసహెర్ తో పాటు, ఎస్ ఎం ఎఫ్ జి సిబ్బంది,పశువధ్య సిబ్బంది, విఎల్ ఓ వినీత, జేవివో కళ్యాణి, పాష విఎ ఆఫీస్ శభార్డ్ నెట్స్ శ్యామల, పుష్ప, గంగాధర్, పాల్గొన్నారు.



# శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణ రావు, మాజీ కార్పోరేటర్ రంగా రావు..




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి సందర్భంగా మియాపూర్ లోని నడిగడ్డ తండా లో సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు, మాజీ కార్పోరేటర్ రంగా రావు, రవి యాదవ్, ఎర్రబెల్లి సతీష్ రావు, వాలా హరీష్ రావు , భాస్కర్ రావు, రామకృష్ణ గౌడ్, మియాపూర్ నాయకులు కలిదిండి రోజా, బి ఎస్ కిరణ్ యాదవ్ శ్రీనివాసరావు శ్రీధర్ ముదిరాజ్, శ్రీనివాస్,బి ఆర్ ఎస్ వి యశ్వంత్ కుమార్, రాజు అమలవలస రాజు,వడ్డే రాజ్, మియాపూర్ నడిగడ్డ తండ వాసులు సతీష్, తిరుపతి , గోపాల్ , రెడ్డి నాయక్ , కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ త్రిమూర్తి స్వరూప గురుదత్త స్వామి విగ్రహ ప్రతిష్టా మహెూత్సవం

### పాల్గొన్న జనసేన పార్టీ నాయకుడు ప్రేమ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం భరత్ నగర్ కాలనీ లోని శ్రీ హరి హరక్షేత్ర దేవస్థాన చైర్మన్ పి నాగిరెడ్డి , నాగరాజు ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ త్రిమూర్తి స్వరూప గురు దత్తాత్రేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్టా మహెూత్సవంలో కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ గురు దత్తాత్రేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్టా మహెూత్సవ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఎన్ . నాగేంద్రబాబు ,కొల్లా శంకర్ ,పండుగ సూర్య, పోలే బోయిన శ్రీనివాస్ , దుర్గా ప్రసాద్ ,రాము ,సుదర్శన్ , మురళీ ,ప్రసాద్ ,కిరణ్, జనార్ధన్, భీమరాజు తదితరులు పాల్గొన్నారు..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
16-02-2025


# ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

## బిఎస్పీ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణ మున్సిపల్ పరిధిలోని మార్కెట్ ప్రాంతంలో రోడ్లు, కాలువలను ఆక్రమించి, అక్రమ నిర్మాణాలు నిర్మించుకున్న వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, పట్టణ మార్కెట్ ప్రాంతంలో బడా వ్యాపారస్తులు రోడ్లు, కాలువలను, ఖాళీ స్థలాలను ఆక్రమిస్తూ, బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారని, మున్సిపల్ చట్టాలంటే వీరికి లెక్క లేదని ధ్వజమెత్తారు. నిబంధనలు అతిక్రమించిన వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణంలోని రామకృష్ణ మెడికల్ షాప్ నుండి అజయ్ క్లాస్ స్టోర్ క్రింది వరకు గల పాత కాలువపై అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించి, కాలువను పునర్నిర్మాణం చెయ్యాలని, అన్ని దుకాణాల ముందు గల కాలువను ఆక్రమించడం వల్ల వర్షపు నీరు పోకుండా ఉన్నటువంటి నిర్మాణాలను తొలగించాలని కోరారు. ఎస్బిఐ ముందు గల కాళీ స్థలంలో ప్రజల సౌకర్యార్థం గ్రంథాలయాన్ని నిర్మించాలన్నారు. కూరగాయల మార్కెట్ ప్రాంతంలో రోడ్లను ఆక్రమించి ముందుకు జరిపి నిర్మాణాలు చేసినందు వల్ల రద్దీ ఏర్పడి, వినియోగదారులకు ఇబ్బంది కలుగుతున్నందున రోడ్డును వెడల్పు చేసి, రద్దీని నివారించాలని, గంప శంకరయ్య జి మార్ట్, రాజయోగి షాపింగ్ మాల్ ప్రక్కన ప్రజల సౌకర్యార్థం విశాలమైన రోడ్లు ఉండేవని, వాటిని ఆక్రమించి, బహుళ అంతస్తులు నిర్మాణాలు చేశారని వాటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. సమస్యలపై మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఎస్పి నాయకులు గాజుల శంకర్, ఎండి మతిన్ ఖాన్, బోర్లకుంట రాయలింగు లు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16 నుండి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గతంలో అర్హత కలిగి ఉండి, దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు ఫిబ్రవరి 16 నుండి ఫిబ్రవరి 28 వరకు మరొకసారి అవకాశం కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శనివారం ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల నుండి 3 పద్ధతులలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మొదటి పద్ధతిలో టోల్ ఫ్రీ నెంబర్ 040-21111111 నంబర్లో కుటుంబ పెద్ద ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని, ఆధార్ నంబర్, ఫోన్ నంబర్ వివరాలను పరిశీలించి, ప్రాథమిక తనిఖీ నిర్వహించడం జరుగుతుందని, ఒకవేళ వివరాలు లేనట్లయితే పైఅధికారులకు దరఖాస్తు పంపించడం జరుగుతుందని తెలిపారు. 2వ పద్ధతిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చునని, 3వ పద్ధతిలో ఆన్లైన్లో https://seeepcsurvey.cgg.gov.in వెబ్సైట్ లో సర్వే ఫారాన్ని డౌన్లోడ్ చేసుకొని, పూరించి, సమీపంలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో సమర్పించవచ్చునని తెలిపారు. సంబంధిత అధికారులు రోజువారిగా దరఖాస్తుల ప్రక్రియ పరిశీలించడం జరుగుతుందని, జిల్లా అదనపు కలెక్టర్ జిల్లా స్థాయిలో నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని అన్నారు. మున్సిపాలిటీలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలలో అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చునని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలి

## సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా


టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-





జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు. శనివారం ఆమె క్యాతనపల్లిలోని గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరలో ఏపిఓ, పివిటిజి మనోహర్, ఏటిడిఓ పురుషోత్తం, నాయక్ పోడ్ సంఘం ప్రతినిధులతో కలిసి పాల్గొని, కాలభైరవ స్వామి, మైసమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను అధికారులు సమన్వయంతో కృషి చేసి, విజయవంతం చేయాలని తెలిపారు. జాతరలో పారిశుద్ధ్యం, భక్తులకు త్రాగునీరు ఇతర సౌకర్యాలు కల్పించాలని, గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు భోజన ఏర్పాట్లు చేయాలని, వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించి, అత్యవసర వైద్య సేవలు అందించాలన్నారు. ఆదివాసీ సంఘాల నాయకులు, జాతర కమిటీ ప్రతినిధులు అధికార యంత్రాంగానికి సహకరిస్తూ, జాతర ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిఎస్ శాంతికుమారి చేతుల మీదుగా ట్రోఫీ అందుకున్న సిద్దాపూర్ వాసి



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

హైదరాబాద్ లో శుక్రవారం జరిగిన తెలంగాణ ప్రిసన్స్ స్పోర్ట్స్ మీట్‌లో లాంగ్ జంప్‌లో పథకం గెలిచి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీమతి శాంతి కుమారి ఐ.ఏ.ఎస్ (తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్య దర్శి),సౌమ్య మిశ్రా ఐ.పి.ఎస్ (డి.జిఅఫ్ ప్రిసన్స్) చేతుల మీదుగా ట్రోఫీ అందుకున్న సిద్దాపూర్ వాసి అయినా భామన్ వేణుగోపాల్‌కి గ్రామ ప్రజలు అభినందించారు.

# శిక్షణలో నేర్చుకున్న అంశాలను నిబంధనలకు లోబడి అనుసరించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల శాసనమండలి సభ్యుల ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బందికి అందిస్తున్న శిక్షణ ముఖ్యమైదని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి అనుసరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో భాగంగా అధికారులకు అందిస్తున్న శిక్షణలో నేర్చుకున్న అంశాలను తూచా తప్పకుండా పాటించి, ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ ఒక రోజు ముందు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని తెలిపారు. జిల్లాలో పట్టభద్రుల, శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రానికి 300 మీటర్ల వ్యాసార్థం పరిధిలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించి ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలు ఉండకూడదన్నారు. పోలింగ్ సమయంలో బ్యాలెట్ బ్యాంక్స్ లో ఉన్న స్లిప్పులు, రిజిస్టర్లో నమోదు చేసిన వివరాలలో ఎలాంటి బేధాలు ఉండకూడదని, ఓటర్లు, రిజిస్టర్లు, సంతకాలు, పరికరాల ఇతర అన్ని అంశాలలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ సమయంలో ఓటర్ల గోప్యతకు ప్రాముఖ్యత ఇవ్వాలని, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికలలో పోలింగ్ శాతం పెంపొందించాలని, ఎన్నికల ప్రక్రియపై పిఓ లు, ఏపిఓ లకు మాన్యువల్ అందించడం జరుగుతుందని, ఈ మాన్యువల్ ప్రకారంగా ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగునున్న పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను పోలింగ్ కేంద్రం నుండి స్ట్రాంగ్ రూమ్ కు, అక్కడి నుండి కరీంనగర్ కు తరలించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలవుతున్న సందర్భంగా ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించినట్లయితే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ క్రింద చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, ఎన్నికల పర్యవేక్షకులు కెవై ప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ భవన్‌లో ఘనంగా షబ్బీర్ అలీ పుట్టినరోజు వేడుకలు



## 50 మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పుట్టిన రోజు సందర్భంగా నిజామాబాద్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, నూడ చైర్మన్ కేశ వేణు ఆధ్వర్యంలో షబ్బీర్ అలీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నా.అనంతరం కాంగ్రెస్ భవన్ లో సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రెడ్ క్రాస్ సొసైటీకి రక్తదానం చూశారు. షబ్బీర్ అలీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అన్ని విధాల సేవలందిస్తున్నారు.. తాహెర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఊర్దు అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షబ్బీర్ అలీ ప్రభుత్వ సలహాదారుగా నియమింపబడిన తర్వాత రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలకు అన్ని విధాలుగా సేవలు చేస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలు ప్రజలకు అందేవిధంగా షబ్బీర్ అలీ కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలకు మరెన్నో అభివృద్ధి ఫలాలు అందించాలి అంటే షబ్బీర్ అలీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ దేవుడు ఆయనకు అన్ని విధాల ఆయురారోగ్యాలు అందించాలని కోరుకుంటూ మరొక్కసాయి షబ్బీర్ అలీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలి.. కేశ వేణు

అనంతరం నుడా చైర్మన్ కేశ వేణు ముందుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న షబ్బీర్ అలీ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, పీసీసీ కార్యదర్శి రామ్ భూపాల్, జిల్లా అధ్యక్షుడు వేణు రాజ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగం, సీనియర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సుధాకర్ మీసాల, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వికీ యాదవ్, కార్పొరేటర్లు అరుణ్, కుద్దుస్, నవీన్, చరణ్, నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు వినయ్, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష, మలైకా బేగం, మాజీ యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షుడు ప్రీతం, దుర్గా ప్రసాద్, ప్రవీణ్ యాదవ్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఆపద మిత్ర' మొదటి బ్యాచ్ వాలంటీర్లకు ముగిసిన శిక్షణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్



అనుకోని రీతిలో విపత్తులు సంభవించిన సమయాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ అందిస్తుండగా, వంద మందితో కూడిన మొదటి బ్యాచ్ విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకుంది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఎంపిక చేసిన సుమారు 300 మంది కమ్యూనిటీ వాలంటీర్లకు మూడు విడతలుగా 'ఆపద మిత్ర' శిక్షణ అందిస్తున్నారు. మొదటి బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని న్యాక్ భవనంలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి వాలంటీర్లను అభినందించారు. ప్రకృతిపరంగా, మానవ తప్పిదాల వల్ల విపత్తులు సంభవించిన సందర్భాల్లో స్థానికంగా ఉండే సామాజిక కార్యకర్తలు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఆపద మిత్ర పేరిట శిక్షణ అందించడం జరిగిందని అన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలలో విధులు నిర్వర్తించే ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్, బృందాలు ప్రతీ చోట అందుబాటులో ఉండే అవకాశాలు లేనందున కమ్యూనిటీ వాలంటీర్లకు శిక్షణ అందించడం జరుగుతోందన్నారు. విపత్తులు సంభవించిన సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆస్తి, ప్రాణ నష్టాన్ని ఎలా నివారించాలి తదితర అంశాలపై ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు అగ్నిమాపక తదితర శాఖల ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వాలంటీర్లు నేర్చుకున్న అంశాలను గుర్తుంచుకుని, విపత్తులు వాటిల్లిన సమయాల్లో సుశిక్షితులైన సైనికుల తరహాలో సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు తమ అనుభవాలను, నేర్చుకున్న అంశాల గురించి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (16-02-2025)MADK_times of varha main (13-2).qxd 2/16/2025 6:13 AM Page 7



# జాన్కంపేట్‌లో భారీ చోరీ..

- 15తులాల బంగారం, 2కిలోల వెండి, 3లక్షల 20వేల నగదు చోరీ...
- పోలీసులకు సవాళ్లు విసురుతున్న దొంగలు...
- వరుస దొంగతనాలతో బేంబేలెత్తుతున్న ప్రజలు...
- గస్తీ పెంచాలని వినతి...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

అర్ధరాత్రి చోరీ చేసి15తులాల బంగారం, 3లక్షల 20 వేల నగదు,2కిలోల వెండిని దోచుకెళ్లిన ఘటన నిజామాబాదు జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకొంది. అర్ధరాత్రి భారీ చోరీ జరగడంతో కాలనీ వాసులు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు.పోలీసులు, బాధితులు తెలిపిన వివరాలిలాఉన్నాయి. ఎడపల్లి మండలం జాన్కంపేట గ్రామానికి చెందిన నీలా భాస్కర్ కుటుంబికులు నిజామాబాదుకు హల్దీ ఫంక్షన్ కు వెళ్లగా, ఈక్రమంలో ఉదయం ఇంటికి తిరిగి వచ్చిన నీలా భాస్కర్‌కు ఇంటి తాళాలు పగలగొట్టబడి ఉండడాన్ని చూసి, లోనికి వెళ్లి చూడగా దొంగతనం జరిగినట్లుగా గుర్తించాడు. వెంటనే బాధితుడు భాస్కర్ పోలీసులకు సమాచారం అందించాడు. బాధితుని సమాచారం మేరకు



ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు ఆధారాలు సేకరించారు.ఇంట్లో వస్తువులు చింద వందరగా చేసిన దొంగలు 15తులాల బంగారు నగలు,2కిలోల వెండిని, 3లక్షల 20వేల నగదును దోచుకెళ్లినట్లు బాధితుడు తెలిపారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ... క్లూస్ టీమ్ ను, డాగ్ స్క్వాడ్ ను రప్పించి ఆధారాలు సేకరించి నిందితులను త్వరలోనే పట్టుకొంటామని అన్నారు.ఎడపల్లి మండలంలో వరుస చోరీలు జరుగుతుండడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.సిసి కెమెరాల పూటేజీ ఆధారాలతో నిందితులని ఆధారాలను సేకరిస్తున్నామన్నారు.సంఘటన స్థలాన్ని ఏసిపి శ్రీనివాస్, సిఐ విజయబాబు, ఎస్సై వంశీకృష్ణ రెడ్డిలు పరిశీలించారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.



# ఎడపల్లిలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం బాపూనగర్,వడ్డేపల్లి,దుబ్బాతండా గ్రామలలో బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. వడ్డేపల్లి గ్రామంలో సేవాలాల్ మహరాజ్ యొక్క చిత్రపటంతో గ్రామంలోని ప్రధాన విధుల గుండా పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. సేవాలాల్ జగదాంబ ఆలయంలో యజ్ఞం నిర్వహించి అన్నదాన కార్యక్రమలు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ సరిదాస్ మాట్లాడుతూ... గిరిజన గిరిపుత్రులైనా తాము గురువారం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ యెక్క జయంతి వేడుకలను గ్రామస్థులతో కలసి ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు.తమ ఆరాధ్యదైవం, శ్రీసేవాలాల్ జయంతి ఉత్సవాలను ఎంతో భక్తిశ్రద్దలతో నిర్వహిస్తామని వారు తెలిపారు.అలాగే ప్రతి సంవత్సరము మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని నిర్వహించి పిల్లాపాపలు,పాడి పంటలను చల్లగా చూడాలని వేడుకోవడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ నరేందర్,మాజీ సర్పంచ్ సరిదాస్,రామ్ చందర్,జగన్,పీర్యా,నాయకులు బాబునాయక్, బిమ్లానాయక్,రాములు, రవి,లల్ సింగ్, లక్ష్మణ్,గంగారాం,దేవిసింగ్, అశోక్, నితిన్, కళ్యాణ్, సంతోష్, వెంకట్, రాజేందర్, వాసిరం,కిషన్, మంగు,గ్రామస్తులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# సిబిఓ వార్షిక సాధారణ సభ పూర్తి

## మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని కెసిఆర్ కాలనీలో గల శ్రీ సాయి కన్వెన్షన్ హాల్లో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ప్రోత్సహించిన శ్రీ రాజరాజేశ్వరి మహిళా సంఘం సిబిఓ ఆధ్వర్యంలో సిబిఓ వార్షిక సాధారణ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్టీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, స్నేహ సొసైటీ కార్యదర్శి, ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ సూరి సిద్దయ్య, న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ రవితేజ, స్నేహ సొసైటీ కార్యవర్గ సభ్యులు తాటి వీరేశం, ఎస్ ఓ నవీన్, టి బి, హెచ్ఐవి జిల్లా కోఆర్డినేటర్ రవి గౌడ్, డిఎస్ఆర్ సి కౌన్సిలర్ వరలక్ష్మి, సంపూర్ణ సురక్ష కేంద్ర కోఆర్డినేటర్ స్రవంతి, స్నేహ టిఐ ప్రాజెక్ట్ మేనేజర్ బాలరాజు, ఎం అండ్ ఇ విజయ్, సిబిఓ సభ్యులు స్నేహ టిఐ సిబ్బంది పాల్గొన్నారు. సమావేశం అనంతరం సిబిఓ కొరకు ఎన్నికలు నిర్వహించారు. అదేవిధంగా మహిళా సెక్స్ వర్కర్లతో మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్ఆర్సి కౌన్సిలర్ ఆధ్వ ర్యంలో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి మహిళా వర్కర్లకు రక్త పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా వర్కర్లు, ఔట్ రీచ్ వర్కర్లు, పీర్ ఎడ్యుకేటర్లు పాల్గొన్నారు.






# శ్రీవారికి సుప్రభాత సేవ యాగశాల ప్రవేశం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండలమామిడిపల్లి శివారులోగల శ్రీ పద్మావతి గోదాసమేత అపురూపం వెంకటేశ్వర స్వామి దేయాలయం, 13వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం శ్రీవారికి సుప్రభాత సేవ, యాగశాల ప్రవేశం,కార్యక్రమం నిర్వహించారు.తోమాల సేవ, తిరువా రాధన, సేవాకాలము ఆరగింపు, బలిహరణం, శాత్తుమత్తై, ద్వారతోరణ, భజ కుంభారాధన, మూర్తి కుంభారాధన, అగ్ని ప్రతిష్ట, శాంతి పాటము, మూలమంత్ర, మూర్తి మంత్ర హెూమం వనై తేయ ప్రతిష్ట, పంచ సూక్త హవనము, పరివారా ప్రాయశ్చిత్త హెూమము, పూర్ణాహుతి, వేద పండితులు గావించారు. మధ్యాహ్నాం 12 గంటలకు ద్వజా రోహణము, గరుడ ప్రసాద వితరణ, తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు శ్రీ విష్ణు సహస్రనామ సోత్ర పారాయణము, బేరి తాడనము, దేవతాహ్వానము, శ్రీవారికి శేష వాహన సేవ, ఎదుర్కోలోత్సవ, కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఛైర్మెన్ అమృత లత, ప్రభాదేవి, రమాదేవి, గడుగు గంగాధర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రీవారి ప్రసాదంగా భక్తులకు అన్నప్రాసద అందించారు.



# జిల్లా స్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్న ఇందల్వాయి బాలికల జట్టు



రన్నర్ అప్ ట్రోఫీ అందుకున్న జడ్.పి.హెచ్.ఎస్ రాంపూర్ జట్టు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జిల్లా స్థాయి అండర్ 16 కబడ్డీ ఛాంపియన్షిప్ ను ఇందల్వాయి బాలికల జట్టు కైవసం చేసుకుంది. అదేవిధంగా రాంపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికల జట్టు రన్నర్ అప్ ట్రోఫీని అందుకుంది. నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాణిక్ బండర్ లోని జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో జరిగిన అండర్ - 16 సబ్ జూనియర్ బాల బాలికల టోర్నమెంట్ కం సెలక్షన్స్ లో భాగంగా బాలుర విభాగంలో విజ్ఞాన్ స్కూల్ జట్టు విజేతగా నిలిచింది. ద్వితీయ స్థానంలో (టీజీమ్రేస్) బాయ్స్ చందూర్ జట్టు నిలిచింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓ సత్యనారాయణ, నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు అ%శీ%ద్యాల లింగయ్య, నిజాంబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కబడ్డీ సంఘం వైస్ ప్రెసిడెంట్ కే. గంగాధర్ రెడ్డి, ట్రెజరర్ సురేందర్, జాయింట్ సెక్రెటరీ జైడి రాజ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు మల్లేష్ గౌడ్, పవన్ కుమార్, రాజేందర్, డాక్టర్ చరణ్ సాయిబాబా, మధు, భారతి, ప్రశాంత్, అనురాధ, జ్యోతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాధర్, ఉపాధ్యాయ బృందం, వీడీసీ సభ్యులు, గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డాక్టర్ మోటె చిరంజీవికి ఘనంగా సన్మానం

హనుమకొండ,ఫిబ్రవరి15,టైమ్స్ ఆఫ్ వార్త:

గత 20 సంవత్సరాల నుండి ఆకాశవాణి వరంగల్ కేంద్రంలో పనిచేస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న తాత్కాలిక వ్యాఖ్యాత, కవి, రచయిత, గాయకులు, సామాజికవేత్త డాక్టర్ మోటె చిరంజీవి ఆకాశవాణి వరంగల్ కేంద్రంలో కిసాన్ వాణిలో అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, ప్రొఫెసర్లు, ఇలా వ్యవసాయానికి సంబంధించిన అందరి అధికారులచే ఇంటర్వ్యూలు చేస్తూ, అవసరం ఉన్న సమాచారాన్ని సకాలంలో అందించినందుకు గాను ఆయన సేవలను గుర్తించి, ఆకాశవాణి వరంగల్ కేంద్రంలో కిసాన్ దివాస్ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ మోటె చిరంజీవిని ఆకాశవాణి వరంగల్ కేంద్రం ప్రోగ్రాం హెడ్ ఇల్లందుల రవికుమార్, డివో నరేష్, జిల్లా వ్యవసాయ అధికారి కె.అనురాధ ల సమక్షంలో మెమెంటో, ప్రశంసాపత్రం ఇచ్చి, శాలువా తో ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ సన్మానం పట్ల డాక్టర్ మోటె చిరంజీవి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.



PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999


since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
16-02-2025



# పైసలు కొట్టు.. అనుమతులు పొందు..!

## భువనగిరి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల మాయాజాలం


- గోల్మాల్ ఇంటి నెంబర్లతో గోల్ మాల్ డాక్యుమెంట్లు
- కోట్ల రూపాయలు విలువ చేసే చిరాస్తి నిర్మాణాల లింక్ డాక్యుమెంట్లను పరిశీలించరా?
- డాక్యుమెంట్ నెంబర్ 6503/2008 ద్వారా కొన్నది 199.67 చ.గ. నిర్మాణ అనుమతులు 514 చదరపు గజాలు
- డాక్యుమెంట్ నెంబర్ 453/1962లో కలిగి ఉన్న చిరాస్తి పట్టా సర్వేనెంబర్ లోనా, ప్రభుత్వ, బంజరాయి పోరంబోకు భూమిలోనీదా? బినామీ భూమిలోనిదా?పరిశీలించిరా?
- జాతీయ రహదారి ప్రక్కన చేపట్టే నిర్మాణాలకు సెట్ బ్యాక్, గ్రీన్ స్పేస్ నిబంధన వర్తించదా?
- జి ప్లస్ త్రీ బహుళ అంతస్తుల భవనాలకు పార్కింగ్ స్థలం చట్టం వర్తించదా? అంత యజమానులు ఇష్టమేనా?
- ప్రభుత్వ జూనియర్ కళాశాల, హై స్కూల్ కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన 12 ఎకరాల నాలుగు గంటల భూమి సర్వే చేయరా?
- సర్వే నెంబర్ 138 (హుస్సేనాబాద్)లో కలిగివున్న ప్రభుత్వ కళాశాల భూమి ఏమైనట్లు?


టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి







కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ విద్యాసంస్థల భూములను పరిరక్షించడంలో సంబంధిత అధికారులు ఉదాసీన వైఖరి అవలంబించడంతో అక్రమార్కుల చేతిలో వెళ్ళిపోతున్నారు. భాగ్య నగరానికి కూత పెట్టు దూరంలోని చారిత్రాత్మక భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో పుట్టగొడుగుల్లఅక్రమ నిర్మాణాలకు నెలవుగా మారుతుంది. మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను వసూళ్ల కోసం మున్సిపల్ అధికారులు తాత్కాలికంగా కేటాయిస్తున్న ఇంటి నెంబర్లతో అవినీతి సబ్ రిజిస్ట్రార్లు, ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్ల కనుసన్నలలో కాసులకు కక్కుర్తిపడి రిజిస్ట్రేషన్లు చేయించడంతో అనర్హులు చిరాస్తుల పై హక్కులు పొందుతున్నట్లు ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. కనీస విద్యా అర్హతలు లేని ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్లు, వివిధ రకాల డాక్యుమెంట్ల పట్ల కనీస చట్టపర పరిజ్ఞానం లేని వారు సైతం ప్రభుత్వ కార్యాలయానికి పది గజాల దూరంలోనే సమాంతర సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలను నిర్వహిస్తు కోట్లకు పడిగెత్తుతున్న వారిపై చర్యలు చేపట్టే అధికారులు కరువయ్యారు. నేను కొట్టినట్లు చేస్తే.. మీరు ఏడ్చినట్లు నటించమన్న చందాన వాడ వాడన పుట్టుకొస్తున్న అక్రమ నిర్మాణాలపై కొరడా ఝళీంచే మున్సిపల్ అధికారులు లేక ఆరోపణలు వచ్చినప్పుడు మొక్కుబడిగా డిస్మాండ్లింగ్ నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారే తప్ప కఠిన చర్యలు తీసుకోవడం లేదని ప్రజల ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ పక్కన జాతీయ రహదారికి ఆనుకొని మున్సిపల్ నిబంధనలకు ఉల్లంగిస్తూ నిర్మిస్తున్న బహుళ అంతస్తులు నిర్మాణంపై ప్రత్యేక కథనం.

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో 1404 ఫస్లీలో నాటి నైజాం ప్రభుత్వం విద్యా వ్యాప్తి కోసం, పట్టణ నడిబొడ్డున ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాన్ని నిర్మించింది. అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిఓఎంఎస్ నెంబర్ 723 తేది 28-03-1970 లో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల భవనాన్ని మంజూరు చేసింది. తదనంతరం ఈ ప్రాంతానికి చెందిన ప్రముఖ డాక్టర్, అమెరికా ఎన్ఆర్ఐ తన మాతృమూర్తి గ్యాపకార్థం సి ఎస్ఎన్ఆర్ జూనియర్ కళాశాల మూడు అంతస్తుల భవన నిర్మాణాన్ని చేపట్టి ప్రభుత్వానికి అందజేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా ఆభ్యాసిస్తున్న విద్యార్థిని విద్యార్థులతో పాటు జూనియర్ కళాశాలలో విద్య అభ్యసించే వారి సౌలభ్యం కోసం కాకుండా ఆట పోటీల కోసం అప్పటి ప్రభుత్వాలు భువనగిరి పరిధిలోని హుస్నేనబాద్ రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 138లో 4 ఎకరాల 16 గుంటలు, సర్వేనెంబర్ 1051 లో 37 గుంటలు, సర్వేనెంబర్ 1052 లో 2 ఎకరాల 34 గంటలు, సర్వేనెంబర్ 1053 లో 2 ఎకరాల 25 గుంటలు,1054 లో 1-14 గంటల భూములను కోనుగోలు చేసింది. కళాశాలకు పక్కనే 138 సర్వే నెంబర్ లోని 4 ఎకరాల 16 గుంటల జూనియర్ కళాశాలకు చెందిన భూమి విద్యానగర్ గృహ ఆవాసాలకు తగిలి ఉంటుంది., కొన్ని ఎకరాలకు భూమి అక్రమార్కుల చేతిలో ఉన్నట్లు భావించిన బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారులు హైకోర్టులో కళాశాల చెందిన 12 ఎకరాల 6 ముద్దుల భూమిని సమగ్ర సర్వే కోసం కాకుండా కోట్లాది రూపాయల విలువ చేసే భూములు అన్యక్రాంతం కాకుండా కాపాడాలంటూ తెలంగాణ హైకోర్టులో కేసు నడుస్తున్నట్లు **జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టైమ్స్ ఆఫ్ వార్తతో** తెలిపారు. ఈ కేసు నేటికీ హైకోర్టులో కొనసాగుతుందనీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వివరించారు. ఇటీవలకాలంలో హైదరాబాద్-హనుమకొండ జాతీయ రహదారికి, ఎడమవైపున ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు అనుకొని అన్న ప్రభుత్వ భూమి కబ్జాదారుల చేతిలో పోయినందుకు సర్వేనెంబర్ 138లో కలిగి ఉన్న మింజుంల భూములను సర్వే చేసి హద్దురాళ్ళను ఏర్పాటుచేలంటూ అనేక ఉద్యమాలు గతంలో చోటు చేసుకున్న విషయం తెలిసిందే. గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భూములపై తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి కాజేయాలన్న వారిలో అప్పటి పట్వారి జైలు శిక్ష అనుభవించడం, అతని సహచరుడు మరొకరు దుబాయ్ కి పారిపోయిన విషయం పట్టణ ప్రజలకు తెలిసిందే.ఈ క్రమంలో జూనియర్ కళాశాలకు ఏడమ వైపు అనుకొని ఉన్న భూముల్లో డాక్యుమెంట్ నెంబర్.453/1962

తేదీ.22-07-1962లో హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ అహమ్మద్ హుస్సేన్ తండ్రి సయ్యద్ హుస్సేన్ అను అతను (డాక్యుమెంట్లో అడ్రస్ లేని)ఇంటి నెంబర్ 1-3-51లో కలిగి ఉన్న 743 చదరపు గజాల ఇల్లును రూ.11525/లకు భువనగిరి మండలం అనంతరం గ్రామానికి చెందిన పున్న రామలింగం, పొన్న పుండరీకం అనువార్లకు విక్రయించి నట్లు డాక్యుమెంట్ స్పష్టం చేస్తుంది,కానీ ఈ ఇల్లు సర్వేనెంబర్ 138 (హుస్సేనాబాద్) పరిధిలో లో కలిగి ఉన్నదా, లేక గ్రామకంఠంలో ఉన్నదా, బంచేరాయి, పోరంబోక్కు భూముల్లో కలి కొన్నదా అన్న విషయాన్ని దస్తావేజులు స్పష్టం చేయకపోవడం విశేషం.

అనంతరం గ్రామానికి చెందిన రామలింగం, పుండరీకంలు ఇరువురి కొనుగోలు చేసిన లింక్ డాక్యుమెంట్ లేని ఈబినామీ ఆస్తినీ విక్రయి ంచే వారు వారి పరిధిలోని కోర్టు ఫ్యామిలీ సక్సెషన్ తో పాటు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, ప్రస్తుత చిరునామా, చనిపోయిన వారి డెత్ సర్టిఫికెట్‌తో పాటు వారికి సంబంధించిన 8 మంది డాక్యుమెంట్ నెంబర్.6503/2008 తేదీ.31/12/2008 ద్వారా భువనగిరికి చెందిన పొద్దుటూరి శేఖర్, భాస్కర్, శ్రీనివాస్, రాజేందర్‌ల పేరిట 199.67 చదరపు గజాల భూమి 1-3-234/3,4,5,6,7 గల గృహాలను కొనుగోలు చేస్తున్నట్లు అట్టి డాక్యుమెంట్ స్పష్టం చేస్తుంది, తదనంతరం డాక్యుమెంట్ నెంబర్ 2987/2023 తేది 15/04/2023 న సెటిల్మెంట్ ఇన్ ఫేవరెట్ లోకల్ బాడీ పేరు పైన 52.15 చదువు గజాల భూమిని రిజిస్టర్ చేసినట్లు డాక్యుమెంట్స్ స్పష్టం చేస్తుంది. తదనంతరం తన 5 గురి పేర్ల పై ఉన్న 1-3-234/1,2,3,4,5,7 లలో మిగిలి ఉన్న 147.52 చదువు గజాల భూమిని గిఫ్ట్ సెటిల్మెంట్ డాక్యుమెంట్ నెంబర్ 2988/23 తేది 15- 04- 2023 ద్వారా రిజిస్ట్రేషన్ నిర్వహించబడింది. ఇందులో నుండి 57.45 చదరపు గజాల భూమిని డాక్యుమెంట్ నెంబర్.5988/2024. తేదీ 9- 8- 2024 ద్వారా మోర్టగేజ్ డీడ్ ఇన్ పే వర్ ఆఫ్ గవర్నర్/ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా పై రిజిస్ట్రేషన్ చేయబడింది.మిగిలిన భూమిభవన నిర్మాణాల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

కానీ 1962 డాక్యుమెంట్లో సూచించిన భూమి/ఇల్లు కు మదర్ లింక్ డాక్యుమెంట్ కు ఇటువంటి లింక్ డాక్యుమెంట్ డాక్యుమెంట్లో చూపించకుండా రిజిస్ట్రేషన్ కావడం, అట్టి డాక్యుమెంట్ 42 సంవత్సరాల తర్వాత వివిధ గృహవాసాల నెంబర్లతో రిజిస్ట్రేషన్ కావటం అట్టి డాక్యుమెంట్ యొక్క వ్యాలిడిటీ ప్రశ్నార్థకంగా మారింది? కొనుగోలుదారులుగా బహుళ అంతస్తుల అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్న పొద్దుటూరు లింగం, లక్ష్మీలు ఈ వరుస ఇంటి నెంబర్లు కలిగిన గోల్ మాల్ గృహ నిర్మాణాల నెంబర్లతో కూడిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల లలో కలిగి ఉన్న 514 చదరపు గజాలలో నిర్మించతలపెట్టిన భూమికి సంబంధించిన ఏ డాక్యుమెంట్లు మున్సిపల్ అధికారులకు సమర్పించి అనుమతులు పొందారా అన్న ప్రశ్న ఆర్థికంగా మిగులుతుంది.అట్టి ఇండ్ల నెంబర్లతో ఉన్న ఇండ్లు లేక భూములను ఎవరు విక్రయించారు వారు అడ్రస్ లేనివారా ఉంటే, భువనగిరి శివారు హుస్సేనాబాద్ రెవెన్యూ పరిధిలోని ఏ ఏ సర్వే నెంబర్లలో ఈ 514 చదరపు గజాల భూమి, లేక గృహవాసాలు కలిగి ఉన్నాయో వాటి డాక్యుమెంట్లు మున్సిపల్ కమిషనర్ కు, టౌన్ ప్లానింగ్ అధికారులకు సమర్పించి అనుమతులు నెంబర్ 425468/బీఎన్జి/0227/2024 తేదీ.09/08/2024 ఎలాపొందారన్న విషయం పై పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.అంతేగాక జాతీయ రహదారి ప్రక్కన నిర్మించే ఏ భవన నిర్మాణమైన టౌన్ ప్లానింగ్ చట్టం ప్రకారం 60 ఫీట్ల రోడ్డు అవతల 3 మీటర్ల స్థలాన్ని వదలడమే గాక గ్రీన్ ఫీల్డ్ కోసం 5 ఫీట్ల స్థలాన్ని వదిలి నిర్మించుకోవాల్సి ఉంటుంది., నిర్మాణానికి మరోవైపు కలిగి ఉన్న 20 ఫీట్ల రోడ్డుకు రెండు మీటర్ల స్థలంతో పాటు మూడు ఫీట్ల గ్రీన్ ఫీల్డ్ స్థలాన్ని వదిలి నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందన్న విషయాన్ని కూడా మున్సిపల్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంతో యదేచ్ఛగా నడిరోడ్డుపై అక్రమ నిర్మాణాలు చక చక జరిగిపోతుంనా పట్టించుకునే అధికారులు లేరని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, 1962లో సదరు వ్యక్తులు కొనుగోలు చేసిన ఇల్లు చదువులలో కలిగి ఉంది, అందులో ఈ ఇంటి నెంబర్లు కలిగిన భవనాలు ఎన్ని ఉన్నాయి, వాటి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ లు ఎన్ని ఉన్నాయి? వాటి యజమాని ఎవరు? లేక ప్రత్యేకంగా 514 చదరపు గజాల గృహవాసాల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ విడిగా ఉందా?? మున్సిపల్ అధికారులు ఎంత విస్తీర్ణం కలిగిన ఎన్ని డాక్యుమెంట్లు పరిశీలించి జి ప్లస్ త్రీ బహుళ అంతస్తుల భవన నిర్మాణం కోసం అనుమతుల కోసం అనుమతులు మంజూరు చేశారా..? అట్టి డాక్యుమెంట్లకు వాటి లింక్ డాక్యుమెంట్లు పరిశీలించారా?, లేక ఇచ్చిందంతా తీసుకొని పార్కింగ్ స్థలం లేకుండా, సెట్ బ్యాక్ స్థలాలు వదలకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టమని అనుమతులు మంజూరు చేశారా?అన్న విషయాలపై సమగ్ర విచారణ చేపట్టి శాఖ పరమైన చర్యలు చేపట్టడమే గాక మున్సిపల్ అధికారులను తప్పు దోవ పట్టించిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఎవరేమనుకున్నా డోంట్ కేర్..

మొదటి పేజీ తరువాయి)..

వీటి ఆధారంగా భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి, ఇతర స్కీంలను అమలు చేసే దిశలో ముందుకెళ్తామన్నారు. ఇప్పటి వరకు మా శాతం ఇంతని చెప్పే వాళ్లే కానీ, అందుకు ఆధారాలు లేవని అన్నారు. తొలిసారి తాము చేపట్టిన కులగణన సర్వేలో సామాజిక వర్గాల లెక్కలు తేలాయని వివరించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గా లు కలిపి రాష్ట్రంలో 85 శాతం ఉన్నట్టు తన సర్వేలో కూడా తేలింద న్నారు. మరి అసలు పంచాయితీ ఎక్కడిదనీ, మంచిని గుర్తించకుండా ఏదో విమర్శించాలనే ఉద్దేశంతో బీజేపి, బీఆర్ఎస్‌లు ఉన్నాయని తెలిపారు. ఈ రెండు పార్టీలూ ప్రజలను ఉద్రేకపరిచే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. రాజకీయ కోణంలో కాకుండా, ప్రజా సంక్షేమ కోణంలోనే కులగణన జరిగిందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్టు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఈ రిజర్వేషన్లు అమలు చేయనున్నట్టు ఇప్పటికే చెప్పామన్నారు. ఈ రిజర్వే షన్లను ప్రతిపక్షాలు అమలు చేయడానికి ముందుకు రావాలన్నారు. అవసరమైతే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం ప్రవేశ పెట్టి ఆమోదం చేస్తామన్నారు. మార్చి 10లోపు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు పెట్టి ప్రధాని మోడీ ఈ తీర్మానాన్ని ఆమోదించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రంలోని మోడీ సర్కారుకు నిజంగా బీసీలకు మంచి చేయాలనే చిత్తశుద్ధి ఉంటే, త్వరలో చేపట్టబోయే దేశ జానాభా లెక్కలతో పాటు కులగణన చేయాలని ఆయన సవాల్ విసిరారు.

కేసీఆర్ సర్వే అస్పష్టం : ఒక్కో ఎన్యుమరేటర్‌కి 150 ఇండ్లు కేటాయించి, 50 రోజులు శాస్త్రీయ పద్ధతిలో చేసిన సర్వేలో ప్రజలు స్వయంగా చెప్పిన వివరాలే రికార్డుల్లో నమోదయ్యాయని సీఎం వెల్లడించారు. ఇందులో ఒక్క తప్పు ఉన్నా చూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఈ సర్వే కోసం ప్రతి ఉద్యోగికి రూ.10 వేలు అదనంగా చెల్లించామన్నారు. కానీ కేసీఆర్ కాలేజీ విద్యార్థులతో అస్పష్టమైన సమగ్ర కుటుంబ సర్వే చేశారని విమర్శించారు. కాంగ్రెస్ చేసిన సర్వేలో మొత్తం 5 కేటగిరీలుగా విభజించి, ముస్లింలలో ఉన్న బీసీలను కూడా కలిపి చెప్పామన్నారు. ఆ ప్రకారం హిందూ, ముస్లిం బీసీలంతా కలిసి 56 శాతం అయ్యారని సీఎం చెప్పారు.

ప్రధాని స్థాయిని తగ్గించి మాట్లాడలేదు.. ఆయన పుట్టుకతో బీసీ కాదన్నా

ప్రధాని మోడీ విషయంలో తాను ఎటువంటి తప్పుడు వ్యాఖ్యలూ చేయలేదన్నారు. ప్రధాని హోదాను తగ్గించి, లేదా అగౌరవపరిచే విధంగా తాను మాట్లాడలేదని స్పష్టతనిచ్చారు. "ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అన్నాను. కిషన్ రెడ్డి కూడా అదే మాట చెప్పారు. కాకపోతే ఎప్పుడు బీసీగా మారారు అన్న తేదీ సమయం విషయంలోనే తేడా ఉండొచ్చు.

## కోడ్ లేని జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్లు

మొదటి పేజీ తరువాయి)..

నిర్మాణమని అన్నారు. వివాదాల కారణంగా కోర్టు కేసుల్లో ఉన్న ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిపి, ఏజీపీలతో ప్రభుత్వ భూవివాద కేసులకు సంబంధించి నిరంతరం మానిటరింగ్ చేయాలన్నారు. కోట్ల రూపాయల విలువైన భూములు ప్రభుత్వానికి దక్కే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని రెవెన్యూ అధికారులను డిప్యూటీ సీఎం భట్టి ఆదేశించారు. సినిమా కళాకారులను ప్రోత్సహించడంతో పాటు సమాజ వికాసానికి దోహదపడే విధంగా లఘు చిత్రాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఆలోచనలను, ప్రభుత్వ పథకాలను లఘు చిత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని సమాచార శాఖ అధికారులకు సూచించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఆవుటర్, రీజినల్ రింగ్ రోడ్డు చుట్టూ పేద, మధ్యతరగతి ప్రజల కోసం శాట్ లైట్ టౌన్ షిప్ నిర్మాణాలపై హౌజింగ్ శాఖ దృష్టి సారించాలని అన్నారు. హైదరాబాద్ మహానగరంలో మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేయడానికి ఎల్ఐజి, ఎంఐజి, హెచ్ఐజి ఇండ్ల నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించి, అవసరమైన భూమి కోసం రెవెన్యూ శాఖ ప్రతిపాదనలను పంపించాలన్నారు. గత ప్రభుత్వాలు ఎస్ఆర్ నగర్, బర్కత్‌పూర, కూకట్‌పల్లి, ఈసిఐఎల్ లాంటి ప్రాంతాల్లో హౌజింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఎల్ఐజి, ఎంఐజి, హెచ్ఐజి పేరిట ఇండ్ల నిర్మాణాలు చేయడం వల్ల ఎంతో మంది మధ్యతరగతి ప్రజలకు సొంతింటి కల నెరవేరిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. డిజిటల్ భూ సర్వేకు సంబంధించి ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన కార్యాలయాల జాబితాను సేకరించి, ప్రతి నెల అద్దె చెల్లించడానికి ఆర్థిక శాఖలో ప్రత్యేకంగా ఒక సెక్షన్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. కాలుష్యం లేనటు వంటి గ్రీన్ ఎనర్జీని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాల భవనాలపై సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సంపద్ సృష్టించి ఆ సంపదను ఈ రాష్ట్ర ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్మమన్నారు. ఈ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు ప్రత్యామ్నాయ వనరులపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి సూచించారు. ఈ సమావేశంలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, రెవిన్యూ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ ఎండి గౌతమ్. సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## జనాభా ప్రకారమే బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

మొదటి పేజీ తరువాయి)..



అంటే మొత్తం బీసీల జనాభా దాదాపు 48 శాతం ఉంటుందని అంచనా వేశారు. 48 శాతం బీసీలు ఉంటే ఏ ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ఈ మూడు రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే న్యాయపరమైన చిక్కులు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఏ ఒక్క అంశంపై అయినా ఎవరైనా కోర్టుకు వెళ్తే మొత్తం బిల్లు చెల్లకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మూడు రంగాలకు సంబంధించి వేర్వేరు బిల్లులను పెట్టాలని డిమాండ్ చేశారు. ముస్లీంలు, బీసీలకు కలిపి మొత్తం 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రతిపాదించారు. రిజర్వేషన్ల విషయంలో హిందువులు, ముస్లీంలకు మధ్య బీజేపీ చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. ముస్లీంల జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్లు కల్పించాలని, ముస్లీంల పేరు చెప్పి ఆయా వర్గాల మధ్య పంచాయతీ పెట్టవద్దని సూచించారు. గ్రామాల వారీగా ఏ కులంలో ఎంత జనాభా ఉందో ప్రభుత్వం బయటపెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఇప్పటి వరకు ప్రభుత్వం బయపెట్టలేదని, దాన్ని కూడా వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా లెక్కలు సరైనవా కావా అన్నది ప్రజలు తేల్చుకోగలుగుతారని తెలిపారు. సర్వేలో పాల్గొని వారికి మరోసారి అవకాశం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, రీ సర్వేకు సంబంధించి విస్తృతంగా ప్రచారం చేయాలని, టోల్ ఫ్రీ నెంబరులో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీసీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందని, అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ పదవుల్లో బీసీలకు 51 శాతం అవకాశాలు కల్పిస్తున్నదని గుర్తు చేశారు. 2014 సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తేలిన జనాభా ప్రకారం నిధులు ఖర్చు చేసుకున్నామని చెప్పారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ ఉంటే అభివృద్ధిలో భారత్ ఎప్పుడో అమెరికాను దాటిపోయేదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ జాగృతి సంస్థ బీసీలకు న్యాయం కోసం పోరాటం చేస్తుందని, సామాజిక దృక్పథంతో పనిచేస్తున్న సంస్థ తెలంగాణ జాగృతి అని చెప్పారు. జాగృతి పోరాటాల వల్లనే అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, బతుకమ్మ పండగకు రాష్ట్ర హోదా సాధ్యమయ్యిందని గుర్తు చేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999